


# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

GST No.37ACDFM5465G1Z1

RNI-APTEL/2012/46499

No: KNL/3`78(D)/2026`2028


**మతం మారినా సామాజిక వివక్ష పోవడం లేదు**



2లో


Published From : KURNOOL circulated at Nandyal,Srikakulam,VishakaPatanam,Vijayanagaram,East Godavari ,West Godavari, Krishna, Guntur,Prakasam, Nellore,Chittoor, Kurnool,Kadapa,Anantapuram, Hyderabad

ఎడిటర్ : ఎం. మహేష్ యాదవ్ సంపుటి -14 సంచిక - 162 పేజీలు - 08 వెల - 05/- గురువారం 11-06-2026


### భారతీయులున్న నౌకపై యూఎస్ దాడి: భారత్ తీవ్ర నిరసన..

# అమెరికన్ దౌత్యవేత్తకు సమన్లు

- ఒమన్ గల్ఫ్‌లో ఆయిల్ ట్యాంకర్‌పై అమెరికా దాడి
- నౌకలో 24 మంది భారత సిబ్బంది.. 21 మంది సురక్షితం
- దాడిని ఖండిస్తూ అమెరికా దౌత్యవేత్తకు భారత్ సమన్లు
- గల్లంతైన ముగ్గురి కోసం కొనసాగుతున్న గాలింపు చర్యలు

పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో, 24 మంది భారత సిబ్బంది ఉన్న వాణిజ్య నౌకపై అమెరికా బలగాలు జరిపిన దాడిని భారత్ తీవ్రంగా పరిగణించింది. ఈ ఘటనపై నిరసన వ్యక్తం చేస్తూ



2



## బెంగాల్‌లో ఓటమి ఎఫెక్ట్.. కాంగ్రెస్‌లో టీఎంసీ విలీనం?

- సోనియాతో మమత భేటీ తర్వాత రాహుల్‌తో అభిషేక్ సమావేశం
- విలీనంపై ఊపందుకున్న ఊహాగానాలు
- బెంగాల్ ఎన్నికల్లో ఓటమితో టీఎంసీలో తీవ్ర సంక్షోభం
- విలీనం వార్తలను ఖండించిన తృణమూల్ కాంగ్రెస్ వర్గాలు

2

జాతీయ రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) అధినేత్రి మమతా బెనర్జీ, కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్ సోనియా గాంధీతో భేటీ అయిన మరుసటి రోజే, టీఎంసీ జాతీయ ప్రధాన కార్యదర్శి అభిషేక్ బెనర్జీ, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీతో సమావేశమయ్యారు. బుధవారం ఢిల్లీలోని 10 జన్?పథ్‌లో

# ఏపీ రాజధానిలో కీలక పరిణామం..

# అమరావతిలో రూ.1235 కోట్లతో

# కేంద్రం భారీ ప్రాజెక్ట్

● అమరావతిలో భారీ ప్రాజెక్టుకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం ● కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల నివాసాల కోసం రూ.1235 కోట్లు కేటాయింపు ● మొత్తం 11 టవర్లలో 1504 నివాస గృహాలు నిర్మించనున్న సీపీడబ్ల్యూడీ ● పర్యావరణ హితంగా, గ్రీన్ బిల్డింగ్ ప్రమాణాలతో నిర్మాణం ● నిర్మాణ, నిర్వహణ దశల్లో స్థానికంగా భారీగా ఉపాధి అవకాశాలు



ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో అభివృద్ధి పనుల దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన బుధవారం సమావేశమైన ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ (సీసీఈఏ), అమరావతిలో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల కోసం భారీ నివాస సముదాయాల నిర్మాణానికి ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టు కోసం రూ.1,234.91 కోట్లను కేటాయిస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ ప్రాజెక్ట్ వ్యయాన్ని పూర్తిగా కేంద్ర ప్రభుత్వమే బడ్జెటరీ మద్దతు ద్వారా భరించనుంది. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టును కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో సెంట్రల్ పబ్లిక్ వర్క్స్ డిపార్ట్‌మెంట్ (సీపీడబ్ల్యూడీ) చేపట్టనుంది. ఇప్పటికే ప్రీ-బిడ్ కార్యకలాపాలు ప్రారంభమయ్యాయని, టెండర్ పత్రాల రూపకల్పన ప్రక్రియ పురోగతిలో ఉందని కేంద్రం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంది. ఆంధ్రప్రదేశ్‌లో, ముఖ్యంగా రాజధాని అమరావతిలో కేంద్రం చేపడుతున్న మొట్టమొదటి జనరల్ పూల్ రెసిడెన్షియల్ అకామడేషన్ (జీపీఆర్ఏ) ప్రాజెక్ట్ ఇదే కావడం గమనార్హం.

మొత్తం 17 ఎకరాల విస్తీర్ణంలో ఈ జీపీఆర్ఏ క్యాంపస్‌ను నిర్మించనున్నారు. ఇందులో భాగంగా 11 నివాస టవర్లను ఏర్పాటు చేసి, టైప్-××‌ నుంచి టైప్-ఎ× వరకు వివిధ కేటగిరీలలో మొత్తం 1,504 ఫ్లాట్లను నిర్మిస్తారు. ప్రాజెక్టులో భాగంగా 1,972 కార్లు పార్క్ చేసుకునేలా బేస్‌మెంట్ పార్కింగ్ సదుపాయం కల్పిస్తారు. ఈ ప్రాజెక్టు మొత్తం నిర్మాణ విస్తీర్ణం 31.30 లక్షల చదరపు అడుగులుగా ఉంది.

**ప్రాజెక్ట్ లక్ష్యాలు.. ప్రయోజనాలు**

అమరావతిలో పనిచేస్తున్న కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులపై ఆర్థిక భారాన్ని తగ్గించి, వారికి తగిన నివాస సౌకర్యం కల్పించడమే ఈ ప్రాజెక్టు ప్రధాన ఉద్దేశం. కార్యాలయాలకు సమీపంలోనే నివాసం ఉండటం వల్ల ఉద్యోగుల నైతిక స్థైర్యం, పనితీరు మెరుగుపడతాయని ప్రభుత్వం భావిస్తోంది. మిగతాది 2లో

# కేబినెట్ భేటీకి

### ఒకే కారులో సింధియా, రామ్మోహన్ నాయుడు



- ఇంధన పొదుపునకు ప్రధాని మోదీ ఇచ్చిన పిలుపు మేరకు ఈ చర్య
- కార్‌పూలింగ్ విధానాన్ని పాటించిన పలువురు కేంద్ర మంత్రులు
- కాన్వాయ్‌లు తగ్గించి ఆదర్శంగా నిలవాలన్నది ప్రభుత్వ ఉద్దేశం
- ఇంధన భద్రత, సుస్థిరతకు ప్రాధాన్యత ఇస్తున్నట్టు సంకేతం

మిగతాది 2లో

# 'పెద్ది' టికెట్ ధరల పెంపు

**తెలంగాణ హోం శాఖ కార్యదర్శిపై కోర్టు ధిక్కరణ పిటిషన్**



● హోం శాఖ ముఖ్య కార్యదర్శి శిఖా గోయల్‌పై దాఖలైన పిటిషన్ ● ప్రభుత్వ మెమో ప్రాథమికంగా చట్టవిరుద్ధమని హైకోర్టు వ్యాఖ్య ● తదుపరి విచారణను జూన్ 15వ తేదీకి వాయిదా వేసిన న్యాయస్థానం మిగతాది 2లో

### భావితరాల భవిష్యత్ కోసమే

# ఫ్యూచర్ సిటీ

● ప్రపంచ దేశాలతోనే మాకు పోటీ ● డిసెంబర్‌లో మరోసారి గ్లోబల్ సమ్మిట్ ● ఫ్యూచర్ సిటీని రద్దు చేస్తామనే వారికి గతమే తప్ప ఫ్యూచర్ లేదు .. 'తొలకరి'కే రోడ్లు స్తంభిస్తే ఎలా? ● ఈ పాపం గత ప్రభుత్వానిదే : భారత్ ఫ్యూచర్ సిటీ భవనాన్ని ప్రారంభించిన సీఎం రేవంత్‌రెడ్డి



రంగారెడ్డి :- "కులీ కుతుబ్ షా, నిజాం నవాబులు హైదరాబాద్ నగరాన్ని విస్తరించడంతో ప్రపంచ పటంలో గొప్ప గుర్తింపు సాధించింది. భవిష్యత్‌లో ఫ్యూచర్ సిటీ భావితరాలకు భవిష్యత్‌ను ఇవ్వనుంది" అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. 200 ఏండ్ల కింద సికింద్రాబాద్‌ను విస్తరించడంతో ఇప్పుడు జంట నగరాలుగా విరాజిల్లుతున్నాయని అన్నారు. బుధవారం రంగారెడ్డి జిల్లా ఫ్యూచర్ సిటీలో భారత్ ఫ్యూచర్ సిటీ భవనాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, రంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జి మంత్రి శ్రీధర్‌బాబు, మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డితో కలిసి ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ (ఎఫ్‌సీడీఏ) పోర్టల్‌ను ప్రారంభించారు. ప్రధాన కార్యాలయంలో ఆశీనులైన సీఎం పలు ఫైల్స్‌పై సంతకం చేశారు. ఫ్యూచర్ సిటీ పరిధిలోకి మరికొన్ని గ్రామాల్ని తెస్తూ సభా వేదికపైనే సంతకం చేశారు. అలాగే మాస్టర్ ప్లాన్ రూపొందించడానికి ఎంపికైన కన్సల్టెన్సీ ప్రతినిధులకు లెటర్ ఆఫ్ అవార్డును అందచేశారు. అనంతరం జరిగిన సభలో సీఎం మాట్లాడుతూ సైబరాబాద్ సాంకేతిక విప్లవమనీ, రాష్ట్ర ఆదాయంలో 60 శాతాన్ని అందిస్తూ తెలంగాణ ముఖచిత్రాన్నే మార్చిందన్నారు. సైబరాబాద్‌లో ఎకరం భూమి రూ.200 కోట్ల పైగా ధర పలుకుతుందంటే బంగారం కంటే రంగారెడ్డి జిల్లా భూములకు విలువ ఎక్కువని తెలుస్తుందన్నారు. 1908లో తూఫాన్ వచ్చి వేలాది మంది మరణిస్తే చలించిపోయిన నిజాం సర్కార్ గండిపేట, హిమయత్ సాగర్‌తో పాటు మూసా, ఈసా నదుల ప్రవాహం నగరాన్ని ముంచేయకుండా మూసీనదిని నిర్మించారని తెలిపారు. స్వాతంత్రం వచ్చిన తర్వాత సైబరాబాద్ నగరాన్ని మిగతాది 2లో

## మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరణపై సుప్రీంకోర్టుకు కాంగ్రెస్

- రాజ్యసభ పోరులో కొత్త మలుపు
- కేసే లేదంటూ కోర్టుకెక్కిన కాంగ్రెస్
- మీనాక్షి వివాదం.. ఢిల్లీలో రాజకీయ దుమారం
- నామినేషన్ తిరస్కరణపై కాంగ్రెస్ న్యాయపోరాటం

2



మధ్యప్రదేశ్ నుంచి రాజ్యసభ ఎన్నికల్లో పోటీ చేసేందుకు కాంగ్రెస్ నేత మీనాక్షి నటరాజన్ దాఖలు చేసిన నామినేషన్ తిరస్కరణ వివాదం సుప్రీంకోర్టుకు చేరింది. రిటర్నింగ్ అధికారి తీసుకున్న నిర్ణయాన్ని సవాల్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ అత్యవసర విచారణ కోరింది. తెలంగాణలో తనపై నమోదైన కేసు వివరాలను నామినేషన్ అఫిడవిట్‌లో వెల్లడించలేదన్న బీజేపీ అభ్యంతరం ఆధారంగా మీనాక్షి నటరాజన్ నామినేషన్‌ను రిటర్నింగ్ అధికారి తిరస్కరించారు. అయితే ఆమెపై ఎలాంటి క్రిమినల్ కేసు

# మోదీ మైలురాయి..

### ఆలయంలో కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్ ప్రత్యేక పూజలు

**ప్రపంచ సవాళ్ల మధ్య దేశానికి స్థిరమైన నాయకత్వం లభించిందని వ్యాఖ్య**

- భారత్‌లో అత్యధిక కాలం పనిచేసిన ఎన్నికైన ప్రధానిగా మోదీ రికార్డు
- జవహర్‌లాల్ నెహ్రూ పేరిట ఉన్న రికార్డును అధిగమించిన ప్రధాని
- ఈ సందర్భంగా ఆలయంలో కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్ ప్రత్యేక పూజలు

2



## అప్పటి దాకా ఆగాల్సిందేనంటున్న జగన్ !



2

జగన్ ఇటీవల చెబుతున్న మాట ఒక్కటే. ఎవరు తనను కలసినా మరో మూడేళ్ళు ఆగండి అంటున్నారు. ఆ మీదట కచ్చితంగా తాము అధికారంలోకి వస్తామని బల్ల గుద్ది చెబుతున్నారు. అపుడు అన్ని విషయాలూ చూస్తామని అంటున్నారు. తాడేపల్లిలోని తన ఆఫీసుకు వచ్చినా లేక తాను పరామర్శకు ఎక్కడికి వెళ్ళినా జగన్ ఇదే రకమైన హామీ ఇస్తున్నారు. అలా తన వద్దకు వచ్చిన అమరావతి రైతులకు డీఎస్సీ రాసి జాబ్స్ రాని వారు ఇలా వివిధ సమస్యల మీద వచ్చిన వారికి జగన్ చెబుతున్నది ఇదే. లేటెస్ట్ గా విశాఖలో స్టీల్ ప్లాంట్ బాధితులకు ఓదార్పు ఇస్తూ కూడా జగన్ తాము

# భారతీయులున్న నౌకపై యూఎస్ దాడి: భారత్ తీవ్ర నిరసన..

# అమెరికన్ దౌత్యవేత్తకు సమన్లు

అమెరికా రాయబార కార్యాలయ సీనియర్ దౌత్యవేత్తకు బుధవారం సమన్లు జారీ చేసింది. ఒమన్ గల్ఫ్‌లో జరిగిన ఈ ఘటనలో 21 మంది సిబ్బంది క్షేమంగా బయటపడగా, మరో ముగ్గురి ఆచూకీ ఇంకా లభించలేదని విదేశాంగ శాఖ అధికారికంగా వెల్లడించింది. పలావు జెండాతో ఉన్న 'ఎంటీ మారివెక్స్' అనే ఆయిల్ ట్యాంకర్‌ను లక్ష్యంగా చేసుకుని అమెరికా ఈ దాడికి పాల్పడింది. ఇరాన్‌పై విధించిన ఆంక్షలను ఉల్లంఘించి ఆ నౌక ప్రయాణించిందని, తమ ఆదేశాలను పాటించకపోవడంతో ఇంజిన్ రూమ్‌ను ధ్వంసం చేసేందుకు దాడి చేయాల్సి వచ్చిందని యూఎస్ సెంట్రల్ కమాండ్ (సెంట్‌కామ్) ప్రకటించింది. యూఎస్ఎస్ అబ్రహం లింకన్ యుద్ధనౌక నుంచి బయలుదేరిన ఎఫ్-18 ఫైటర్ జెట్ ఈ దాడిలో పాల్గొన్నట్లు తెలుస్తోంది. దాడి జరిగిన తరుణంలో నౌకలోని భారత సిబ్బంది పంపిన అత్యవసర సందేశాలు ఆందోళన తీవ్ర ఆందోళన కలిగించాయి. "మా నౌకపై అమెరికా నేవీ క్షిపణి దాడి చేసింది. దీనివల్ల ఇంజిన్ రూమ్ దెబ్బతినడమే కాకుండా, నౌక కింద భాగంలో రంధ్రం పడింది. మేమంతా 24 మంది భారతీయ సిబ్బంది ఉన్నాం, దయచేసి త్వరగా మమ్మల్ని రక్షించండి" అంటూ వారు వేడుకున్నారు. ఈ సమాచారం అందిన వెంటనే స్పందించిన ఒమన్ నావికాదళ, హెలికాప్టర్ల ద్వారా సిబ్బందిని సురక్షిత ప్రాంతాలకు తరలించింది. ఈ పరిణామాలను భారత విదేశాంగ శాఖ నిరంతరం పర్యవేక్షిస్తోంది. గల్లంతైన ముగ్గురు సిబ్బంది కోసం ఒమన్ అధికారుల సమన్వయంతో గాలింపు చర్యలను ముమ్మరం చేసినట్లు వెల్లడించింది. సమస్యాత్మక జలాల్లో ప్రయాణించే భారతీయ పౌరులు, వాణిజ్య నౌకల భద్రతకే తమ ప్రథమ ప్రాధాన్యత అని భారత్ స్పష్టం చేసింది. ఇరాన్‌తో నెలకొన్న విభేదాల నేపథ్యంలో అమెరికా ఆంక్షలను కఠినంగా అమలు చేస్తుండటంతో, ఈ ప్రాంతంలో తరచూ ఇటువంటి ఉద్రిక్త ఘటనలు చోటుచేసుకుంటున్నాయి.

## మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరణపై సుప్రీంకోర్టుకు కాంగ్రెస్

వివరాలను నామినేషన్ అఫిడవిట్‌లో వెల్లడించలేదన్న బీజేపీ అభ్యంతరం ఆధారంగా మీనాక్షి నటరాజన్ నామినేషన్‌ను రిటర్నింగ్ అధికారి తిరస్కరించారు. అయితే ఆమెపై ఎలాంటి క్రిమినల్ కేసు నమోదు కాలేదని, కేవలం కోర్టు నోటీసు మాత్రమే జారీ అయిందని కాంగ్రెస్ వాదిస్తోంది. ఈ వ్యవహారంపై కాంగ్రెస్ ఎంపీలు కే.సి. వేణుగోపాల్, జైరాం రమేష్, రణ్‌దీప్ సుర్జేవాలా సహా పలువురు నేతలు ఎన్నికల సంఘాన్ని కలిసి తమ వాదన వినిపించారు. మీనాక్షి నటరాజన్ కూడా ఈ సమావేశానికి హాజరయ్యారు. కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను ఎన్నికల సంఘానికి అందించామని కాంగ్రెస్ నేతలు తెలిపారు. సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ మాట్లాడుతూ మీనాక్షి నటరాజన్‌పై క్రిమినల్ కేసు ఉన్నట్లు చెప్పడం సమంజసం కాదన్నారు. సంబంధిత కోర్టు ఇప్పటివరకు కేసును స్వీకరించలేదన్నారు. అది వెల్లడించాల్సిన కేసుల పరిధిలోకి రాదని వివరించారు. మరోవైపు పౌరహక్కుల కార్యకర్త తీస్తా సెతల్వాద్ కూడా రిటర్నింగ్ అధికారి నిర్ణయాన్ని తప్పుబట్టారు. ప్రజాప్రాతినిధ్య చట్టం ప్రకారం కోర్టు అభియోగాలు నమోదు చేసిన తర్వాత మాత్రమే ఆ వివరాలను వెల్లడించాల్సిన అవసరం ఉంటుందని పేర్కొన్నారు. నామినేషన్‌ను తిరస్కరించడం చట్ట విరుద్ధమని అభిప్రాయపడ్డారు. ఈ వివాదం కాంగ్రెస్‌లో అంతర్గత విభేదాలను కూడా బయటపెట్టిందనే చర్చ జరుగుతోంది. తెలంగాణ నుంచి వచ్చిన సమాచారమే ఈ వివాదానికి కారణమైందని మధ్యప్రదేశ్ మంత్రి కైలాష్ విజయవర్గీయ వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ నాయకులే ఈ సమాచారాన్ని బయటకు ఇచ్చి ఉండొచ్చని ఆయన ఆరోపించారు. ప్రస్తుతం ఈ అంశంపై సుప్రీంకోర్టు నిర్ణయం, ఎన్నికల సంఘం తుది నిర్ణయంపై రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది.

# భావితరాల భవిష్యత్ కోసమే ఫ్యూచర్ సిటీ

నిర్మించి ప్రపంచానికి తలమానికం చేశారన్నారు. ఆ రోజుల్లో ఐటీ, ఫార్మా కంపెనీలు మాకొద్దని చెప్పిన వారున్నారనీ, ఆనాటి ముఖ్యమంత్రులు రాష్ట్రంలో అంతర్జాతీయ ఎయిర్‌పోర్టు, ఓఆర్ఆర్, మైక్రోసాఫ్ట్,



గూగుల్, హైటెక్ సిటీ, ఐటీ కంపెనీలను తేకపోయి ఉంటే 10 లక్ష? మంది తెలంగాణ యువత అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు సాధించేవారు కాదన్నారు.

**పెద్ద రాక్ష?సులు.. పిల్ల రాక్ష?సులు**

ఫ్యూచర్ సిటీ నగరాన్ని అడ్డుకుంటామని పెద్ద రాక్ష?సులు, పిల్ల రాక్ష?సులు ప్రగల్భాలు పలుకుతున్నారని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. అమెరికా వేదిక నుంచి తాము అధికారంలోకి రాగానే ఫ్యూచర్ సిటీ రద్దు చేస్తామని ప్రకటనలు చేస్తున్నారన్నారు. ఫ్యూచర్ సిటీని రద్దు చేయాలో.. నిర్మించాలో యువతరం చెప్పాలని కోరారు. ఫ్యూచర్ సిటీ రద్దు చేస్తామంటే.. భవిష్యత్ ఎన్నికల్లో ప్రతిపక్ష? హోదా లేకుండా వారిని ప్రజలు బండకేసి కొడతారన్నారు.

**చెరువుల్లో ఉండాల్సిన నీరు రోడ్లపైకి..**

?హైదరాబాద్ నగరంలో మంగళవారం రెండు గంటల పాటు వర్షం కురిస్తే.. ఎక్కడికక్కడ స్తంభించి పోయిందని సీఎం అన్నారు. కిలోమీటర్ ప్రయాణానికి గంటల సమయం పట్టిందన్నారు. దీనికి ఎవరు కారణమో ప్రతిపక్ష?లు చెప్పాలన్నారు. పందేండ్ల కాలంలో ఎక్కడిక్కడ చెరువులు, కుంటలు, నాలాలు కబ్జాపెట్టి నిర్మాణాలు చేపట్టడంతో చెరువుల్లో ఉండాల్సిన నీరు రోడ్ల మీదికి వస్తున్నదని చెప్పారు. ఇలాంటి పరిస్థితుల నుంచి నగరాన్ని రక్ష?ంచుకోవాల్సి ఉందన్నారు. ఇప్పటికే నల్ల చెరువు, సున్నం చెరువు, బతుకమ్మ కుంటలను కబ్జాదారుల నుంచి కాపాడామన్నారు. ఎంతో చరిత్ర కలిగిన బతుకమ్మ కుంటను ఎడ్ల సుధాకర్‌రెడ్డి కబ్జాపెట్టారనీ, ఆయన నుంచి ఆ కుంటను కాపాడాల్సిన కేసీఆర్ పూలు చల్లించుకుని బతుకమ్మ కుంటను అప్పగించారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆ కుంటను పునరుద్ధరించందన్నారు. ఢిల్లీలో కాలుష్యంతో ప్రభుత్వ స్కూల్స్, పార్లమెంట్, ప్రభుత్వ కార్యాలయాలకు సెలవులు ఇస్తున్న పరిస్థితి ఉందన్నారు. ముంబయి, చెన్నైలో వర్షాలు వస్తే పడవల్లో ప్రయాణం చేయాల్సిన దుస్థితి ఉందన్నారు. ఇలాంటి పరిస్థితి హైదరాబాద్‌లో రావొద్దన్న ఆలోచనతో ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు.

**ఫ్యూచర్ సిటీ వేదికగా అభివృద్ధి కార్యాచరణ**

భారత్ ఫ్యూచర్ సిటీ కార్యాలయ నిర్మాణాన్ని కేవలం 150 రోజుల్లో పూర్తిచేశామన్నారు. ఇది ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనమని తెలిపారు. అధికారులు పని పట్ల అంకిత భావాన్ని నిరుపించారనీ, ఇదే స్పీడ్‌తో భవిష్యత్‌లో ఫ్యూచర్ సిటీ వేదికగా అభివృద్ధి కార్యాచరణ ఉంటుందన్నారు. 2034లో తెలంగాణ ఎకానమీ వన్ ట్రిలియర్‌ను రీచ్ అయ్యేందుకు ఈ వేదిక కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. సింగపూర్, అమెరికాతో ఫ్యూచర్ సిటీ పోటీపడుతుందన్నారు. ఇదే కేంద్రంగా అంతర్జాతీయ వ్యవహారాలు కొనసాగిస్తామన్నారు. గ్లోబల్ సమ్మిట్‌లో ప్రపంచ దేశాలు ఈ ప్రాంతానికి వచ్చాయని, ఈ ఏడాది డిసెంబర్‌లో కూడా మరోసారి గ్లోబల్ సమ్మిట్ నిర్వహించేందుకు ప్రభుత్వం ఆలోచన చేస్తోందన్నారు. సమయం ఉన్నప్పుడు ఫ్యూచర్ సిటీ కార్యాలయానికి వస్తానని, భట్టి విక్రమార్క, శ్రీధర్ బాబు.. వారంలో రెండు రోజులు ఇక్కడికి వస్తారని తెలిపారు. ఫ్యూచర్ సిటీలో కొన్ని గ్రామాలను కలపాలని వచ్చిన దరఖాస్తులను స్వీకరించామని, సూచన ప్రాయంగా కొన్ని గ్రామాలను కలిపామని, మిగిలిన గ్రామాలపై ఆలోచన చేసి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.

# అప్పటి దాకా ఆగాల్సిందేనంటున్న జగన్ !

అధికారంలోకి వస్తే ఒక్కొక్కరికీ కోటి రూపాయలు నష్ట పరిహారం ఇస్తామని ప్రకటించారు. ఆత్మ విశ్వాసమేనా : ఇది రాజకీయం. రాజకీయాల్లో ఎపుడూ అంచనాలు అన్నవి కచ్చితంగా జరుగుతాయని ఎవరూ చెప్పలేరు. ఎందుకంటే అవి స్థిరంగా ఉండవు కాబట్టి. కచ్చితంగా తాము నెగ్గుతామని ఎవరైనా అనుకోవచ్చు అది ఆత్మ విశ్వాసంగా ఉన్నంత సేపు ఫరవాలేదు. అదే అతి విశ్వాసానికి దారి తీస్తేనే ఇబ్బంది అని అంటున్నారు. ఎందుకంటే వైసీపీకి రెండు సార్లు ఈ అతి విశ్వాసం దెబ్బ కొట్టింది అని పొలిటికల్ ట్రాక్ రికార్డు చూపిస్తోంది. 2014లో ఆల్ మోస్ట్ ఆల్ తామే వచ్చేస్తున్నామన్నంత హైప్ క్రియేట్ చేసింది వైసీపీ. తీరా చూస్తే 67 సీట్ల దగ్గరే జోరు ఆగిపోయింది. దానికి కారణం గెలిచేశామని ఆలోచించి గ్రౌండ్ వర్క్ కంప్లీట్ గా చేసుకోలేదని. అలాగే 2024 లోనూ అదే జరిగింది. వై నాట్ 175 అంటూ బరిలోకి దిగిన వైసీపీకి కేవలం 11 సీట్లు మాత్రమే దక్కాయని గుర్తు చేస్తున్నారు. బలంగా కూటమి : ఇక ఏపీలో మూడు పార్టీలతో కూటమి బలంగా ఉంది. తెలుగుదేశం పార్టీకి ఎలాంటి పరిస్థితుల్లో అయినా 40 శాతం ఓటు షేర్ ఉంటుంది. జనసేనకు 2019లో ఆరు శాతం ఓటు షేర్ దక్కింది. అది 2024 కి ఇంకా పెరిగింది అని అంటున్నారు. బీజేపీకి ఒకటి నుండి మూడు శాతం ఓటు షేర్ ఉంటుంది. ఈ మూడూ కూడా కలసి కట్టుగా 2029లో కూడా వస్తామని అంటున్నాయి. దాంతో ఓటు షేర్ 50 ప్లస్ గానే ఎలాంటి ప్రతికూల పరిస్థితుల్లో ఉండొచ్చు అని ఒక లెక్క ఉంది. అంతే కాదు సామాజిక సమీకరణల పరంగా ప్రాంతాల వారీగా చూసినా కూటమికి మొగ్గు ఉందని అంటున్నారు. ఉత్తరాంధ్రాలో బీసీలు గోదావరి జిల్లాలలో కాపులు, అలాగే కోస్తాలో కమ్మలు ఇలా చూస్తే మొత్తం ఉత్తరాంధ్రా దక్షిణాంధ్ర కలుపుకుని 101 సీట్లు ఉంటే ఇక్కడే కూటమి పై చేయి సాధిస్తే ఇక రాయలసీమలో వచ్చేవి అన్నీ బోనస్ గానే చూడాలని అంటున్నారు గతానికి పోలిస్తే రాయలసీమలోనూ టీడీపీ మరింతగా బలపడింది అని అంటున్నారు. ఆల్టర్నేషన్ అభివృద్ధి అజెండాతో : మరి ఇవన్నీ వాస్తవంగా ఉన్న పరిస్థితులు అయితే మేమే గెలిచేస్తామని వైసీపీ అధినాయకత్వం ధీమాకు పోవడం పట్ల చర్చ సాగుతోంది. ఈసారి జగన్ ఇమేజ్ కంటే కూడా ఆయన అయిదేళ్ళ పాలన అలాగే కూటమి అయిదేళ్ళ పాలన రెండూ బేరీజ్ వేసుకుని జనాలు తీర్పు ఇస్తారు అని అంటున్నారు. అంతే కాదు ఏపీలో సంక్షేమం వరకూ వైసీపీ ఓకే అనిపించుకున్నా కూటమికి ఆల్టర్నేషన్ అభివృద్ధి అజెండాతో ముందుకు వస్తేనే ఆదరణ దక్కుతుందని కూడా అంటున్నారు. మరి ఇవన్నీ చూసుకోకుండా కేవలం యాంటీ ఇంకెంబెన్సీ తోనే అధికారం లోకి వస్తామనుకుంటే బూమరాంగ్ అవుతుందా అన్న చర్చ సాగుతోంది. చూడాలి మరి వైసీపీ ధీమా వెనక ఇంకా ఏమేమి రీజన్స్ ఉన్నాయో.

## కేబినెట్ భేటీకి ఒకే కారులో సింధియా, రామ్మోహన్ నాయుడు

ఇంధన పొదుపుపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇచ్చిన పిలుపును కేంద్ర మంత్రులు ఆచరణలోకి తెస్తున్నారు. బుధవారం జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశానికి మంత్రులు జ్యోతిరాదిత్య సింధియా, కింజరాపు రామ్మోహన్ నాయుడు ఒకే వాహనంలో కలిసి ప్రయాణించి ఆదర్శంగా నిలిచారు. వాహనాల వినియోగాన్ని తగ్గించడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు, సుస్థిరతకు ప్రాధాన్యమివ్వాలన్న ప్రభుత్వ సంకల్పానికి ఈ చర్య అద్దం పడుతోంది. పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో ఇంధన భద్రతపై ఆందోళనలు వ్యక్తమవుతున్న తరుణంలో, కేంద్ర మంత్రులు కార్‌పూలింగ్ విధానాన్ని అనుసరించడం ప్రాధాన్యత సంతరించుకుంది. కేవలం సింధియా, రామ్మోహన్ నాయుడు మాత్రమే కాకుండా, మరికొందరు మంత్రులు సైతం బృందాలుగా కేబినెట్ భేటీకి హాజరయ్యారు. నితిన్ గడ్కరీ, జేపీ నడ్డా ఒకే వాహనంలో రాగా, శివరాజ్ సింగ్ చౌహాన్, కిషన్ రెడ్డి, సీఆర్ పాటిల్ కలిసి మరో వాహనంలో వచ్చారు. అశ్విని వైష్ణవ్, మన్?సుఖ్ మాండవీయ కూడా కలిసి ప్రయాణించడం విశేషం. గతంలో జరిగిన ఒక సమావేశంలో ప్రధాని మోదీ మాట్లాడుతూ, మంత్రులు తమ కాన్వాయ్‌ల సంఖ్యను తగ్గించుకోవాలని, వీలైతే ఒకే వాహనంలో ప్రయాణించాలని సూచించారు. ఇప్పటికే ప్రధాని మోదీతో పాటు కేంద్ర హోంమంత్రి అమిత్ షా తమ కాన్వాయ్‌లను గణనీయంగా తగ్గించుకోగా, తాజాగా ఇతర మంత్రులు సైతం అదే బాటలో పయనిస్తున్నారు. ఈ చర్య ఇంధనాన్ని ఆదా చేయడమే కాకుండా, సామాన్య ప్రజల్లోకి సైతం సానుకూల సందేశాన్ని తీసుకువెళ్తుందని ప్రభుత్వ వర్గాలు భావిస్తున్నాయి.

## బెంగాల్‌లో ఓటమి ఎఫెక్ట్.. కాంగ్రెస్‌లో టీఎంసీ విలీనం?

దాదాపు 90 నిమిషాల పాటు సుదీర్ఘంగా సాగిన ఈ భేటీ, కాంగ్రెస్‌లో తృణమూల్ విలీనం కానుందనే ఊహాగానాలకు మరింత బలం చేకూర్చింది. ఇటీవల జరిగిన పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో తృణమూల్ కాంగ్రెస్ ఘోర పరాజయాన్ని మూటగట్టుకున్న సంగతి తెలిసిందే. ఈ ఎన్నికల్లో బీజేపీ 208 స్థానాలతో అధికారాన్ని దక్కించుకోగా, టీఎంసీ కేవలం 80 సీట్లకే పరిమితమైంది. ఈ ఓటమి అనంతరం పార్టీలో తీవ్ర అసమ్మతి చోటుచేసుకుంది. పలువురు ఎమ్మెల్యేలు, ఎంపీలు పార్టీని వీడుతుండటంతో టీఎంసీ తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయింది. ఈ నేపథ్యంలోనే కాంగ్రెస్ అగ్రనాయకత్వంతో టీఎంసీ నేతల వరుస భేటీలు రాజకీయ ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. జాతీయ మీడియాలో వస్తున్న కథనాల ప్రకారం, ఈ సమావేశాల్లో ప్రధానంగా బెంగాల్‌లోని ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, 'ఇండియా' కూటమిని పటిష్టం చేసే వ్యూహాలపై చర్చలు జరిగినట్లు తెలుస్తోంది. కూటమిలో రాహుల్ గాంధీ నాయకత్వాన్ని అంగీకరించేందుకు టీఎంసీ సుముఖత వ్యక్తం చేసినట్లు సమాచారం. అయితే, విలీన ప్రతిపాదన తృణమూల్ కాంగ్రెస్ నుంచే రావాలని, తమ వైపు నుంచి ఎలాంటి ఒత్తిడి లేదని కాంగ్రెస్ వర్గాలు స్పష్టం చేస్తున్నాయి. మరోవైపు, విలీనం వార్తలను తృణమూల్ కాంగ్రెస్ వర్గాలు తీవ్రంగా ఖండించాయి. ఇవన్నీ కేవలం నిరాధారమైన పుకార్లేనని కొట్టిపారేశాయి. రాహుల్-అభిషేక్ భేటీలో విలీనం ప్రస్తావనే రాలేదని, కేవలం బెంగాల్ రాజకీయాలు, కూటమి భవిష్యత్తు వ్యూహాలపైనే చర్చించారని పలు జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. కాగా, మమతా బెనర్జీ గతంలో కాంగ్రెస్‌తో విభేదించి 1998లో తృణమూల్ కాంగ్రెస్‌ను స్థాపించిన విషయం తెలిసిందే.

## మోదీ మైలురాయి.. ఆలయంలో కేంద్రమంత్రి

# అశ్విని వైష్ణవ్ ప్రత్యేక పూజలు

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అరుదైన రాజకీయ మైలురాయిని చేరుకున్నారు. భారతదేశంలో ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రధానిగా అత్యధిక కాలం పదవిలో కొనసాగిన నేతగా ఆయన సరికొత్త రికార్డు సృష్టించారు. ఈ క్రమంలో స్వతంత్ర భారత తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ పేరిట ఉన్న రికార్డును మోదీ అధిగమించారు. ఈ చరిత్రాత్మక సందర్భాన్ని పురస్కరించుకుని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ ఢిల్లీలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. 2014 మే 26న తొలిసారి ప్రధానమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన నరేంద్ర మోదీ, 2026 జూన్ 10 నాటికి ఎన్నికైన ప్రధానిగా 4,399 రోజులు పూర్తి చేసుకున్నారు. గతంలో ఈ రికార్డు జవహర్‌లాల్ నెహ్రూ పేరిట ఉండేది. 1952లో జరిగిన తొలి సార్వత్రిక ఎన్నికల నుంచి 1964 మే 27 వరకు నెహ్రూ 4,398 రోజుల పాటు ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రధానిగా బాధ్యతలు నిర్వహించారు. 2014, 2019, 2024 సార్వత్రిక ఎన్నికల్లో వరుసగా మూడుసార్లు విజయం సాధించడం ద్వారా మోదీ ఈ విశిష్ట ఘనతను సొంతం చేసుకున్నారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్ బుధవారం ఢిల్లీలోని లోధి రోడ్డులో ఉన్న ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ప్రపంచం అనేక సవాళ్లను ఎదుర్కొంటున్న ప్రస్తుత తరుణంలో, మోదీ నాయకత్వంలో దేశానికి స్థిరమైన పాలన లభించడం గర్వకారణమని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. క్లిష్టమైన ప్రపంచ పరిస్థితుల్లో భారతదేశానికి బలమైన, స్థిరమైన నాయకత్వం ఉండటం ఎంతో గర్వించదగ్గ విషయమని ఆయన అన్నారు. భవిష్యత్తులో కూడా ప్రధానమంత్రి ఇదే అంకితభావంతో, నిబద్ధతతో దేశానికి సేవ చేస్తారని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. దేశంలో ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికై అత్యధిక కాలం పనిచేసిన ప్రధానమంత్రిగా మోదీ ఒక సరికొత్త మైలురాయిని చేరుకున్నారని ఆయన కొనియాడారు.

# 'పెద్ది' టికెట్ ధరల పెంపు

రామ్ చరణ్ కథానాయకుడిగా నటించిన 'పెద్ది' చిత్ర టికెట్ ధరల పెంపు వివాదం తెలంగాణ హైకోర్టుకు చేరింది. ఈ సినిమా టికెట్ ధరలను పెంచుకునేందుకు అనుమతిస్తూ ప్రభుత్వం జారీ చేసిన మెమోను సవాల్ చేస్తూ దాఖలైన కోర్టు ధిక్కరణ పిటిషన్‌పై బుధవారం హైకోర్టు విచారణ చేపట్టింది. ప్రభుత్వం జారీ చేసిన ఈ మెమో ప్రాథమికంగా చట్టవిరుద్ధంగా కనిపిస్తోందని న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. 'పెద్ది' సినిమాకు 10 రోజుల పాటు టికెట్ ధరలు పెంచుకునేందుకు అనుమతిస్తూ జూన్ 2న హోం శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. అయితే, ఇది జీవో 121కు, గతంలో కోర్టు ఇచ్చిన ఆదేశాలకు విరుద్ధమని పేర్కొంటూ న్యాయవాది దాచేపల్లి చంద్రబాబు పిటిషన్ దాఖలు చేశారు. హోం శాఖ ముఖ్య కార్యదర్శి శిఖా గోయల్ కోర్టు ఆదేశాలను ఉద్దేశపూర్వకంగా ధిక్కరించారని పిటిషనర్ తరఫు న్యాయవాది విజయ్ గోపాల్ వాదనలు వినిపించారు. వాదనలు విన్న న్యాయస్థానం, టికెట్ ధరల విషయంలో ఇప్పటికే ఉన్న మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించాలని ప్రభుత్వానికి సూచించింది. హోంశాఖ నుంచి పూర్తి వివరాలు సేకరించడానికి సమయం కావాలని ప్రభుత్వం తరఫు న్యాయవాది కోర్టును కోరారు. దీంతో తదుపరి విచారణను ఉన్నత న్యాయస్థానం ఈ నెల 15వ తేదీకి వాయిదా వేసింది. భారీ బడ్జెట్ సినిమాల టికెట్ ధరల పెంపు వ్యవహారం తెలుగు రాష్ట్రాల్లో తరచుగా వివాదాస్పదమవుతోంది. 'పెద్ది' సినిమా టికెట్ల పెంపుపై ఆంధ్రప్రదేశ్‌లోనూ పలు పిటిషన్లు విచారణలో ఉన్న విషయం తెలిసిందే.

## ఏపీ రాజధానిలో కీలక పరిణామం.. అమరావతిలో

# రూ.1235 కోట్లతో కేంద్రం భారీ ప్రాజెక్ట్

కార్యాలయాలకు సమీపంలోనే నివాసం ఉండటం వల్ల ఉద్యోగుల నైతిక స్థైర్యం, పనితీరు మెరుగుపడతాయని ప్రభుత్వం భావిస్తోంది. ఇది ప్రభుత్వ కార్యకలాపాలు మరింత సమర్థవంతంగా సాగేందుకు దోహదపడుతుందని ప్రకటనలో వివరించారు. పర్యావరణ హిత నిర్మాణం.. సకల సౌకర్యాల ఈ ప్రాజెక్టును పూర్తిగా పర్యావరణ హితంగా, గ్రీన్ బిల్డింగ్ ప్రమాణాలకు అనుగుణంగా నిర్మించనున్నారు. కనీసం 4-స్టార్ గ్రీహ (జీఆర్ఐహెచ్ఏ) రేటింగ్ సాధించేలా, ఇంధన సామర్థ్యం, నీటి సంరక్షణ, స్థానిక నిర్మాణ సామగ్రి వాడకం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తారు. క్యాంపస్‌లో బ్యాంకు, ఏటీఎం, పోస్టాఫీసు, కమ్యూనిటీ హాల్, ఫుడ్ కోర్ట్, షాపింగ్ కాంప్లెక్స్, గెస్ట్ హౌస్ వంటి అన్ని రకాల పౌర, సామాజిక సదుపాయాలు ఉంటాయి. అలాగే, దివ్యాంగుల కోసం ప్రత్యేకంగా అవరోధ రహిత వాతావరణాన్ని కల్పించనున్నారు. ఈ ప్రాజెక్టు నిర్మాణం వల్ల ప్రత్యక్షంగా, పరోక్షంగా భారీగా ఉపాధి అవకాశాలు లభిస్తాయని అంచనా. నిర్మాణ దశలో ఏటా సుమారు 7 లక్షల పనిదినాలు, ప్రాజెక్టు పూర్తయ్యాక నిర్వహణ దశలో ఏటా 50,000 పనిదినాల ఉపాధి కలుగుతుందని కేంద్రం తెలిపింది.

## మతం మారినా సామాజిక వివక్ష పోవడం లేదు

**దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలి: ఎంపీ కావ్య**



న్యూఢిల్లీ, జూన్ 10 మతం మారినంత మాత్రాన సమాజంలో దళితులపై ఉన్న వివక్ష తొలగడం లేదని, అందుకే దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలని కాంగ్రెస్ ఎంపీ, డాక్టర్ కడియం కావ్య కోరారు. ఈ మేరకు బుధవారం న్యూఢిల్లీలో జస్టిస్ కె.జి. బాలకృష్ణన్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం తెలంగాణ భవన్‌లో మాట్లాడుతూ.. కాకా కాలేల్కర్ కమిషన్ (1955), జస్టిస్ రంగనాథ్ మిశ్రా కమిషన్ దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా ఇవ్వాలని సిఫారసు చేశాయని గుర్తుచేశారు. తెలంగాణలో జూన్ 25 నుంచి ప్రారంభం కానున్న ఎస్ఐఆర్ ప్రక్రియపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# ఏ ఆర్ అడిషనల్ ఎస్పీగా

## బాధ్యతలు స్వీకరించిన ఎం. చిన్ని కృష్ణ .





పల్లె వెలుగు నంద్యాల క్రైమ్. నంద్యాల జిల్లా ఏ ఆర్ నూతన అడిషనల్ ఎస్పీ గా బి. చిన్ని కృష్ణ ఈరోజు బాధ్యతలు స్వీకరించారు. అడిషనల్ ఎస్పీగా పదోన్నతి పొందిన ఆయన, ఈరోజు నంద్యాల జిల్లా ఏ ఆర్ అడిషనల్ ఎస్పీగా పదవీ బాధ్యతలు స్వీకరించడం జరిగింది. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ ని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. అడిషనల్ ఎస్పీ బి. చిన్ని కృష్ణ కి పోలీస్ శాఖలో సుదీర్ఘ అనుభవం ఉంది. గతంలో ఆయన చిత్తూరు, తిరుపతి, అనంతపురం, కడప, పల్నాడు, గుంటూరు వంటి పలు జిల్లాల్లో వివిధ హోదాల్లో సమర్థవంతంగా సేవలు అందించారు. అంతేకాకుండా, పోలీస్ శాఖలోని ప్రతిష్టాత్మక విభాగమైన 'గ్రేహౌండ్స్' లో కూడా ఆయన పనిచేశారు. ఇటీవల చిత్తూరులో విధులు నిర్వహించిన ఆయన, అక్కడ నుండి చీఫ్ ఆఫీస్‌కు బదిలీ అయి, ప్రస్తుతం పదోన్నతిపై నంద్యాల జిల్లాకు వచ్చారు.



## ఢిల్లీలో సీఎం చంద్రబాబుకు

# నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి స్వాగతం.

పల్లె వెలుగు న్యూఢిల్లీ. ఢిల్లీ పర్యటనకు బుధవారం విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం పలకడం జరిగిందని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం, ఆంధ్రప్రదేశ్ పురోగతి కోసం నిరంతరం కృషి చేస్తున్న సీఎం నారా చంద్రబాబు నాయుడు నాయకత్వం స్ఫూర్తిదాయకమని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.

# ఘనంగా నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలు.






పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నంద్యాల నియోజకవర్గం నందు స్థానిక మంత్రి ఎన్ఎండి ఫరూక్ ఆదేశాల మేరకు స్థానిక తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ ఎం డి.ఫిరోజ్ ఆద్వర్యంలో సినీ నటుడు హిందూపురం శాసన సభ్యుడు నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫిరోజ్ మాట్లాడుతూ నిండు నూరేళ్ళు సుఖ సంతోషాలు ఆయువు ఆరోగ్యాలు అష్ట ఐశ్వర్యాలు ఆ దేవుడు మీకు ప్రసాదించాలి అని రాబోయే రోజుల్లో రాజకీయంగా మరిన్ని ఉన్నత పదవులు అనుభవించాలి అని ఆ దేవుడిని మనసారా కోరుకుంటున్నాము అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు మనియర్ ఖలీల్, ఖండే శ్యామ్ సుందర్ లాల్ ,గోవింద్ నాయుడు ,బేడా బుడగజంగాల రాష్ట్ర అధికార ప్రతినిధి, నంద్యాల టౌన్ 38వ వార్డు టీడీపీ ఇంచార్జ్ తాటికొండ బుగ్గరాముడు ,కృపాకర్,జోసెఫ్,నాగార్జున, శ్రీకాంత్ నాయుడు, సాయిరాం రాయల్,మున్నా,అఫ్జల్, జాకీర్,శ్రీ హరి, మరాఠీ సూరి,పట్టణ మహిళా అధ్యక్షురాలు విజయ గౌరి, పద్మావతి,సౌభాగ్యవతి,రత్నమ్మ, భారతి,దీపక్ రెడ్డి,జయ ప్రకాష్,శ్రీ దేవి,మల్లెల భాస్కర్, హారన్ భేగ్, తదితర టీడీపీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పోలీసు శాఖ ఆధ్వర్యంలో 18 వ

# తేదీన వినియోగంలో లేని వస్తువుల వేలం.

పల్లె వెలుగు నంద్యాల క్రైమ్. నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ ఆదేశాలమేరకు ఏర్పాటు చేయచేయబడిన కమిటి ఆధ్వర్యంలో నంద్యాల పట్టణంలోని డీఎస్పీ కార్యాలయ ప్రాంగణంలో (పోలీస్ క్వార్టర్స్ దగ్గర నంద్యాల్ 2టౌన్ పోలీస్ స్టేషన్) తేదీ 18.06.2026 న పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 01.00 గంటల వరకు వినియోగించదగని కంప్యూటర్లు, ప్రింటర్లు, స్కానేర్లు, ట్యాబులు, జెనరేటర్లు, యు వి ఎస్ బాట్టరిలు

మరియు ఇతర వస్తువులు బహిరంగ వేలం నిర్వహించబడును. వేలంపాటలో పాల్గొనదలచిన ఔత్సాహికులు తమ ఆధార్ కార్డు జిరాక్స్ ప్రతితో పాటు రూ. 1,000/- (వెయ్యి రూపాయలు) దరావత్తు సొమ్ము చెల్లించి వేలంపాటలో పాల్గొనవచ్చు. చెల్లించిన దరావత్తు సొమ్ము ఎట్టి పరిస్థితుల్లోనూ తిరిగి చెల్లించబడదు. వేలంపాటలో సరుకు దక్కించుకున్న వారు,

నిర్ణయించబడిన మొత్తాన్ని అక్కడికక్కడే నగదు రూపంలో చెల్లించవలెను. వేలం ద్వారా కొనుగోలు చేసిన వస్తువులపై 18% జీఎస్టీ అదనంగా వర్తించును. కావున ఆసక్తి గల ప్రజలు వేలంపాటలో పాల్గొని అవకాశాన్ని వినియోగించుకోవలసిందిగా కోరడమైనది.

మరిన్ని వివరాలకు సంప్రదించవలసిన వారు

ఆర్ ఐ హెల్పర్, 9121101052 , 9966966807. నంద్యాల జిల్లా వారిని సంప్రదించాలని తెలిపారు.

# బడి వైపు ప్రగతి వైపు



పల్లె వెలుగు:బడిలో ఉండాల్సిన బాలలు పనుల్లో ఉండొద్దు ఆటపాటల వయసులో పిల్లల హక్కులను హరించ వద్దు చిరునవ్వులు చిందించే పెదవులపైచింతలనిప్పులుపోయద్దుఆటపాటలతో సాగాల్సిన బాల్యాన్ని అంగట్లో సరుకుగా మార్చవద్దు బడికి వెళ్ళే భాగ్యం లేక బతుకు భారమై ని ా గ ్ ం త ్ ం న ు బ ా ల ల బాల్యాన్నిచీకటి గుహగామార్చద్దు పుస్తకాలు పుట్టాల్సినచేతులకు సుత్తెలు కొడవళ్ళు గడ్డపారలు ఇవ్వద్దు. పశువుల కాపరిగా మార్చద్దు. బడిబాట పట్టాల్సిన పాదాలను బండ చాకిరి వైపు నడిపించ వద్దు. ఇటుక బట్టీల సెగల మధ్యకరిగిపోతన్న బాల్యాన్ని బడినీడలో రక్షించాలి. హోటల్లో ప్లేట్లుకడిగిశ్రమదోపిడీకినలిగిపోతున్నరేపటి తరానికి ఆశా వహ జీవితాన్ని ఇవ్వాలి. బాలల కలల రెక్కలను తెంచవద్దు వారి ఊహలను చిదిమేయ వద్దురసాయనాల ఫ్యాక్టరీ పొగల్లో ఊపిరి ఆడని బాల్యం ఆకలి కేకలతోఎక్కువ పనిగంటలు పనిచేస్తూ కంపెనీల్లో బూడిద పాలవుతున్న అనారోగ్య బాల భారతంపొగచూరిన ఫ్యాక్టరీలగోడలమధ్యపనిప్రాణాలనుబలిపెట్ట వద్దు. బాణ సంచా మందు గుండుతయారీ వెనుక వారి పచ్చని బతుకులను కాల్చవద్దు. అమ్మ ఒడిలో పెరగాల్సినచిన్నారులు ఆనాదాల్లా శ్రమిస్తుంటే చూడవద్దు. అక్షరాల వెలుగులుచూడాల్సిన కళ్ళను కన్నీటి సముద్రంలో ముంచకండి బాల్యం అనేది దేవుడి ఇచ్చిన వరం దానిని తుంచడం నేరం చదువే బాలలకు ఆయుధం అదే దేశానికి శ్రీరామరక్ష బాల కార్మికుల శ్రమ దోపిడీకి చరమగీతం పాడుతాం. బాల కార్మిక నిర్మూలన చట్టాలపై అవగాహన చైతన్యం పెంచుకుందాం బాలకార్మిక రహిత సమాజాన్ని నిర్మిద్దాం ప్రతి బిడ్డకుచదువులవెలుగులిద్దాం. బాలలు బడి వైపుసమాజం ప్రగతి వైపువెళ్ళేసామాజికవాతావరణంసృష్టిద్ధ. బాలలు రేపటి పౌరులుకాదునేటి పౌరులే అన్న స్పృహతో బాలల సర్వతో ముఖాభివృద్ధికి ప్రభుత్వం పౌరసమాజంఉపక్రమించాలి. నేదునూరి కనకయ్య అధ్యక్షులు తెలంగాణ ఎకనామిక్ ఫోరం (బాలకార్మిక వ్యవస్థ పై పరిశోధకులు)మాజీ ఎన్ ఎస్ ఎస్ అధికారి కరీంనగర్(జూన్12 ప్రపంచ బాలకార్మికుల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా)



# ప్రజల సంతృప్తే పనితీరుకు గీటురాయి

**● ఇంటింటి చెత్త సేకరణ వంద శాతం జరగాలి ● డ్రైనేజీ కాలువలు, రహదారులపై ఆక్రమణలు సరికాదు ● కర్నూలు నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు**






పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ : కర్నూలు నగరపాలక సంస్థ అందిస్తున్న సేవలపై ప్రజలు సంతృప్తి చెందడమే ఉద్యోగుల పనితీరుకు నిజమైన కొలమానమని కమిషనర్ చల్లా ఓబులేసు పేర్కొన్నారు. బుధవారం పాతబస్తీలోని 3వ శానిటేషన్ డివిజన్ మస్టర్‌ను తనిఖీ చేశారు. అనంతరం బొంగుల బజార్, గౌలిగేరి, మండిబజార్, ఖడక్‌పూర్ ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించారు. పారిశుద్ధ్య పనులు, తాగునీటి సరఫరా అంశాలపై ఆరా తీశారు. ప్రజల ఫిర్యాదులను అక్కడికక్కడే పరిష్కరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ఇంటింటి చెత్త సేకరణ, పూడికతీత వంటి పారిశుద్ధ్య పనులకు ఆటంకం కలిగేలా డ్రైనేజీ కాలువలు, రహదారులపై ఆక్రమణలు చేయడం సరికాదన్నారు. ప్రజలు సహకరించి మెరుగైన పారిశుద్ధ్య పనులకు ఆటంకం లేకుండా చూడాలని కోరారు. పారిశుద్ధ్య పర్యవేక్షక సిబ్బంది క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. విధులు సమర్థవంతంగా నిర్వహించడమే కాకుండా ప్రజలతో ఆప్యాయంగా వ్యవహరించినప్పుడే సానుకూల అభిప్రాయం ఏర్పడుతుందని పేర్కొన్నారు. ఆటంకాలు ఉన్నాయని సమస్యలను అలాగే వదిలేయడం సరికాదని, ఇతర విభాగాలతో సమన్వయం చేసుకుని వాటిని పరిష్కరించాలని హితవు పలికారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా ప్రతి ఉద్యోగి బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించడం, పారదర్శకంగా వ్యవహరించడం, సేవల్లో నాణ్యత పెంచడంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులు, సూచనలను సానుకూలంగా స్వీకరించి సేవలను మరింత మెరుగుపరచాలని చెప్పారు. ప్రజల విశ్వాసం, సంతృప్తే పరిపాలన విజయానికి గీటురాయని కమిషనర్ పేర్కొన్నారు. అదేవిధంగా కొండారెడ్డి బురుజు అన్న క్యాంటీన్‌ను పరిశీలించారు. ప్రజలతో మాట్లాడి అల్పాహార నాణ్యతపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి డాక్టర్ ఎం. రఘు, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ ముర్తుజావలి తదితరులు పాల్గొన్నారు.


## నంద్యాల వ్యవసాయ పరిశోధన స్థానం

# పరిరక్షణకు రైతుల పోరాటానికి సంపూర్ణ మద్దతు.

**నూనెపల్లె మార్కెట్ యార్డు భూమిని తెలుగుదేశం పార్టీకి కేటాయించిన ప్రభుత్వ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి.**

**- రాయలసీమ సాగునీటి సాధన సమితి .**

పల్లె వెలుగు నంద్యాల రూరల్.



నూనెపల్లె మార్కెట్ యార్డులోని రెండు ఎకరాల భూమిని తెలుగుదేశం పార్టీకి దారాదత్తం చేస్తూ కూటమి ప్రభుత్వం జారీ చేసిన ప్రభుత్వ ఉత్తర్వులకు వ్యతిరేకంగా భారతీయ కిసాన్ సంఘ్ బుధవారం చేపట్టిన నిరసన కార్యక్రమానికి రాయలసీమ సాగునీటి సాధన సమితి సంపూర్ణ మద్దతు ప్రకటించింది.

***భారతీయ కిసాన్ సంఘ్ రాష్ట్ర అధ్యక్షులు సహదేవరెడ్డి ఆద్వర్యంలో జరిగిన ఈ నిరసన కార్యక్రమంలో రాయలసీమ సాగునీటి సాధన సమితి నాయకులు యర్రం శంకర్ రెడ్డి, ఏరువ రామచంద్రారెడ్డి, సంఘ్ నాయకులు సిద్దారెడ్డి, మహేశ్వరరెడ్డి, నందిరైతు సమాఖ్య నాయకులు కృష్ణారెడ్డి మరియు రైతు ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.***

ఈ సందర్భంగా రాయలసీమ సాగునీటి సాధన సమితి నాయకులు మాట్లాడుతూ..

గత ప్రభుత్వ తిరోగమన నిర్ణయాల ఫలితంగా నంద్యాల ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. ఈ పరిశోధన స్థానం పరిధిలోని 50 ఎకరాల భూమిని ప్రభుత్వ వైద్య కళాశాలకు కేటాయించడం, అదేవిధంగా అక్కడే తాత్కాలిక కలెక్టరేట్‌ను ఏర్పాటు చేయడం వల్ల రాయలసీమ రైతాంగానికే కాకుండా దేశవ్యాప్తంగా రైతులకు అవసరమైన పంటల విత్తనాల అభివృద్ధి, పరిశోధన కార్యక్రమాలకు కేంద్రబిందువుగా ఉన్న ఈ సంస్థ నిర్వీర్యమయ్యే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు.

సుమారు 125 సంవత్సరాల చరిత్ర కలిగిన ఈ ప్రతిష్ఠాత్మక పరిశోధన సంస్థను బలహీనపరుస్తున్న చర్యలను అప్పట్లో తెలుగుదేశం పార్టీతో సహా దాదాపు అన్ని రాజకీయ పార్టీలు తీవ్రంగా వ్యతిరేకించాయి.. నంద్యాల వ్యవసాయ పరిశోధన స్థానాన్ని పరిరక్షించాలని బహిరంగంగా డిమాండ్ చేశాయని గుర్తు చేసారు. అయితే, 50 ఎకరాల భూమి ఇప్పటికే వైద్య కళాశాలకు కేటాయించబడిన నేపథ్యంలో, ప్రస్తుతం ఈ పరిశోధన సంస్థను కాపాడుకునేందుకు మిగిలిన అత్యంత కీలకమైన అవకాశం అక్కడ ఏర్పాటు చేసిన తాత్కాలిక కలెక్టరేట్‌ను తక్షణమే ప్రత్యామ్నాయ స్థలానికి తరలించాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం ఈ అంశాన్ని తెలుగుదేశం పార్టీ నాయకత్వం, మంత్రుల దృష్టికి తీసుకెళ్లగా, కలెక్టరేట్‌ను మార్కెట్ యార్డుకు గానీ లేదా ఇతర అనువైన ప్రదేశానికి గానీ తరలించి పరిశోధన స్థానాన్ని పరిరక్షిస్తామని వారు హామీ ఇచ్చారని తెలిపారు.

కానీ, నంద్యాల వ్యవసాయ పరిశోధన స్థానం పరిరక్షణ అనే అత్యవసర అంశాన్ని పక్కనపెట్టి, కూటమి ప్రభుత్వం నూనెపల్లె మార్కెట్ యార్డులోని రెండు ఎకరాల భూమిని 33 సంవత్సరాల కాలానికి సంవత్సరానికి కేవలం ?1,000 లీజు చొప్పున తెలుగుదేశం పార్టీ కార్యాలయ నిర్మాణం కోసం కేటాయించడం అత్యంత విచారకరం. రైతుల భవిష్యత్తు, వ్యవసాయ పరిశోధనల పరిరక్షణ కంటే పార్టీ కార్యాలయ నిర్మాణానికే ప్రాధాన్యత ఇవ్వడం ప్రజా ప్రయోజనాలకు విరుద్ధమైన చర్యగా మేము భావిస్తున్నామన్నారు.

ఈ నిర్ణయాన్ని రాయలసీమ సాగునీటి సాధన సమితి తీవ్రంగా వ్యతిరేకిస్తున్నది. నంద్యాల వ్యవసాయ పరిశోధన స్థానం పరిరక్షణ, రైతుల ప్రయోజనాల సాధన, ప్రజలకు ఇచ్చిన హామీల అమలు కోసం భారతీయ కిసాన్ సంఘం చేపట్టిన ఉద్యమానికి మా సంపూర్ణ సంఘీభావం ప్రకటిస్తూ ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందన్నారు. అందువల్ల, రైతు హక్కులు, వ్యవసాయ పరిశోధనల పరిరక్షణ మరియు ప్రజా ప్రయోజనాల కోసం మార్కెట్ యార్డు స్థలాన్ని, అలాగే ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థలాన్ని పరిరక్షించాలని ఈ సందర్భంగా నంద్యాల జిల్లా సంయుక్త కలెక్టర్ గారికి భారతీయ కిసాన్ సంఘ్ రాష్ట్ర అధ్యక్షుడు సహదేవరెడ్డి ఆద్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ.. రైతు సంఘాలు ఇచ్చిన వినతిపత్రాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు.

# తాగునీరు, విద్యుత్, విద్యా రంగ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం.



- నీటి ఎద్దడిపై ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించి ప్రభుత్వానికి నివేదిక పంపాలి.
- జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి.
- సభ్యులు లేవనెత్తిన సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు: జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి.

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**



ఉమ్మడి కర్నూలు జిల్లాలో తాగునీటి సమస్యలు, విద్యుత్ భద్రత, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన వంటి ప్రజా సమస్యల పరిష్కారానికి సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి అధికారులను ఆదేశించారు. భవిష్యత్తులో నీటి ఎద్దడిని నివారించేందుకు సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించి ప్రభుత్వానికి నివేదిక పంపాలని సూచించారు.

బుధవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఆయన అధ్యక్షతన నిర్వహించిన జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో వ్యవసాయం, గ్రామీణ నీటి సరఫరా, విద్యుత్, విద్యాశాఖ తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో కర్నూలు జిల్లా కలెక్టర్ డా. ఎ. సిరి, నంద్యాల జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, జిల్లా పరిషత్ సీఈఓ రమణారెడ్డి, ఎమ్మెల్సీ మధుసూదన్, ఆదోని ఎమ్మెల్యే డా. పార్థసారథి వాల్మీకి, ఆలూరు ఎమ్మెల్యే విరూపాక్షి, ఉభయ జిల్లాల జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, నంద్యాల, కర్నూలు జిల్లాల్లో తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా మదర్ వాటర్ ప్లాంట్లు, ఆర్డబ్ల్యూఎస్ వాటర్ ప్లాంట్లను పూర్తిస్థాయిలో పనిచేసేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. 167కే రహదారి నిర్మాణంలో భాగంగా పైప్‌లైన్ల తొలగింపుకు ముందు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఉమ్మడి జిల్లాలోని పశ్చిమ ప్రాంతంలో నీటి ఎద్దడి అధికంగా ఉందని, వర్షపాతం నమోదవుతున్నప్పటికీ నీటి నిల్వల కోసం తగిన రిజర్వాయర్లు లేకపోవడం వల్ల సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని పేర్కొన్నారు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని నీటి సంరక్షణ, నిల్వలపై ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని సూచించారు.

విద్యుత్ శాఖకు సంబంధించి విద్యుత్ తీగలు కిందకు వేలాడుతూ ప్రమాదాలకు కారణమవుతున్నాయని, వాటిని వెంటనే సరిచేసి ప్రాణ, ఆస్తి నష్టాలను నివారించాలని ఆదేశించారు. విద్యుత్ ప్రమాదాల్లో మృతి చెందిన కుటుంబాలకు నష్టపరిహారం సకాలంలో అందించాలని, శాఖలో సిబ్బంది కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యాశాఖలో ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలను మరింత మెరుగుపరచాలని, పదో తరగతి విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంపు కోసం అమలు చేస్తున్న ప్రత్యేక కార్యాచరణకు మరింత ఫలితాలు సాధించేలా చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ అధికారులకు సూచించారు.

### సభ్యులు లేవనెత్తిన సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు: జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి.

అనంతరం సమావేశంలో సభ్యులు లేవనెత్తిన పలు సమస్యలు, అభ్యర్థనలపై జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి స్పందించారు. సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసి సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. వ్యవసాయ శాఖకు సంబంధించి జిల్లాలో ఎరువుల నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని, ఈ-క్రాప్ నమోదైన ప్రతి రైతుకు అవసరమైన ఎరువులు అందేలా చర్యలు చేపట్టామని తెలిపారు. పంట మార్పిడి చేసిన రైతులకు కూడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా పంపిణీ నిర్వహిస్తామని కలెక్టర్ పేర్కొన్నారు.



*దొర్నిపాడు మండలంలో శిథిలావస్థకు చేరిన ఓవర్ హెడ్ ట్యాంకు విషయంలో భద్రతా చర్యలు చేపట్టి ప్రమాద హెచ్చరిక బోర్డులు, కంచె ఏర్పాటు చేస్తామని కలెక్టర్ తెలిపారు. కొత్తపల్లి మండలంలో 167కే రహదారి నిర్మాణంలో భాగంగా రైతుల భూముల నుంచి మట్టి తవ్వకాలపై వచ్చిన ఫిర్యాదులపై వెంటనే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గడివేముల మండలం సోమాపురంలో ఇళ్లపైకి దిగువకు వచ్చిన విద్యుత్ తీగల సమస్యను పరిష్కరించేందుకు ప్రత్యేక బృందాలను పంపించాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు.*

ఆర్డీఎస్ఎస్ పథకం ద్వారా నాణ్యమైన విద్యుత్ సరఫరా కల్పించేందుకు చర్యలు వేగవంతం చేయాలని సూచించారు. అలాగే గువ్వలకుంట్ల-చిన్నపాలెం-నదరంచెరువు-ఎర్రగుడి చెరువు రహదారి పనులను వేగవంతం చేయాలని, ఆత్మకూరు నుంచి గువ్వలకుంట్ల వరకు విద్యార్థుల రాకపోకల కోసం ప్రత్యేక బస్సు సౌకర్యం కల్పించే అంశాన్ని పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ తెలిపారు.

# ఉపాధి పనులను పరిశీలించిన

**- ఏపీడి సాంబశివరావు**







బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూన్ 10 : ఉపాధి హామీ కూలీలు తమకు ఇచ్చిన కొలతల ప్రకారం పని చేసుకోవాలని అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్ సాంబశివరావు సూచించారు. బుధవారం బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న కడమల కాల్వ, వెంగల్ రెడ్డి పేట గ్రామపంచాయతీ లలో జరుగుతున్న ఉపాధి పనులను ఏపీ డి తో పాటు అసిస్టెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ డాక్టర్ వసుధారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడి ఉపాధి కూలీలతో ఏపీ డి సాంబశివరావు మాట్లాడారు. ఉపాధి కూలీలకు ఇచ్చిన కొలతల ప్రకారం పని చేసుకుంటే 307 రూపాయలు కూలీ పడుతుందని అని చెప్పారు. ఉపాధి కూలీలకు సక్రమంగా వేతనాలు అందుతున్నాయా లేదా అన్న విషయాలను గురించి అక్కడి మహిళలను అడిగి తెలుసుకున్నారు. కూలీలు మొదట పనికి వచ్చినప్పుడు మొదటి ఫోటో, తర్వాత రెండవ ఫోటో ఏ ఏ సమయానికి వస్తుందన్న విషయాన్ని కూడా ఈపిడి అడిగి తెలుసుకున్నారు. మస్టర్ గురించి కూలీలకు అవగాహన ఉండాలని అన్నారు. మస్టర్ ను ఎవరైనా ఎప్పుడైనా తనిఖీ చేసుకోవచ్చు అని అన్నారు. కూలీలు పనిచేసినప్పుడు మస్టర్ లో తమ హాజరు శాతాన్ని గురించి కూడా పరిశీలించుకోవాలని అన్నారు. పడమర కాల్వ శివ నందీశ్వర స్వామి కోనేరు వద్ద పూడిక తీత పనులు చేసేందుకు గాను మంజూరు లభించింది అని అన్నారు. తర్వాత బండి ఆత్మకూరు గ్రామంలోని ఆదర్శ పాఠశాల నందు అనంత అరణ్య ( అల్ట్రా హైడెన్సిటీ ప్లాంటేషన్ ) పనిని కూడా ఏపిడి పరిశీలించారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా ఈనెల 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఆదర్శ పాఠశాలలో అనంత ఆరోగ్య సంకల్పం 2026 ద్వారా అనంత అరణ్య ప్లాంటేషన్ ఏర్పాటు చేసేందుకు గాను ఇంకుడు గుంతల కార్యక్రమానికి ప్రారంభోత్సవం చేశారు. ఈ ప్రాంతంలో ఇంకుడు గుంతలను ఆయన పరిశీలించారు. అనంతరం మండలంలోని ఫీల్డ్ అసిస్టెంట్లతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.

# కర్నూలు నగరంలో మోడ్రన్ ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు

**- నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు**



పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ : నగరంలో మోడ్రన్ ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేయనున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు తెలిపారు. బుధవారం వెంకటరమణ కాలనీలోని నగరపాలక కార్యాలయంలో ఆయన ఇంజినీరింగ్, పట్టణ ప్రణాళిక విభాగాల అధికారులతో పాటు ట్రాఫిక్ పోలీసులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. పీపీపీ ప్రాజెక్టు కింద ప్రస్తుతం ఉన్న 16 సిగ్నల్స్‌కు అదనంగా మరో 10 సిగ్నల్స్‌ను ఏర్పాటు చేయనున్నట్లు కమిషనర్ వెల్లడించారు. మొత్తం 26 మోడ్రన్ ట్రాఫిక్ సిగ్నల్స్‌ను నగరంలో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. నగరంలో ట్రాఫిక్ నిర్వహణను మరింత సులభతరం చేయడం, రోడ్డు భద్రతను మెరుగుపరచడం లక్ష్యంగా ఈ చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్.జి.వి. కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, ట్రాఫిక్ సీఐ మన్సూరిద్దిన్, ఎస్ఈ రమణమూర్తి, ఇంచార్జ్ సిటీ ప్లానర్ వెంకటరమణ, ఎంఈ మనోహర్ రెడ్డి, డీఈఈలు శ్రీనివాసన్, పవన్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటికీ ఒక ఇంకుడు గుంత సామాజిక బాధ్యత కావాలి

**రాష్ట్రవ్యాప్తంగా 'జల సంకల్ప' ఉద్యమానికి పిలుపునిచ్చిన కార్పొరేషన్ చైర్‌పర్సన్ కమ్మరి పార్వతమ్మ**





పల్లె వెలుగు కర్నూలు బ్యూరో భూగర్భ జలాల పెంపుదల, నీటి సంరక్షణ ధ్యేయంగా "ప్రతి అపార్ట్‌మెంట్‌కు -- ప్రతి ఇంటికి ఒక ఇంకుడు గుంత" నిర్మించుకోవాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్‌పర్సన్ శ్రీమతి కమ్మరి పార్వతమ్మ రాష్ట్రవ్యాప్తంగా పిలుపునిచ్చారు. బుధవారం ఆమె నగరంలోని 41వ వార్డు వీకర్ సెక్షన్ కాలనీ పరిధిలోని పలు అపార్ట్‌మెంట్లు, గృహాలను స్వయంగా సందర్శించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలకు ఇంకుడు గుంతల నిర్మాణ ఆవశ్యకతను, వాటి వల్ల కలిగే ఉపయోగాలను క్షేత్రస్థాయిలో వివరించి, అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా కమ్మరి పార్వతమ్మ మాట్లాడుతూ.. పట్టణాలు, నగరాలు రోజురోజుకు విస్తరిస్తున్నాయని, కొత్త కాలనీలు, అపార్ట్‌మెంట్లు వెలుస్తున్నా నీటి సంరక్షణను మాత్రం విస్మరిస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో 100 నుండి 200 అడుగుల లోతులోనే లభించిన భూగర్భ జలాలు, నేడు 800 నుండి 1000 అడుగుల లోతుకు వెళ్లినా దొరకని పరిస్థితి ఏర్పడిందన్నారు. వర్షపు నీరు భూమిలోకి ఇంకే మార్గాలు లేకపోవడమే దీనికి ప్రధాన కారణమన్నారు. వేసవిలో బిందెడు నీటి కోసం మహిళలు పడుతున్న ఇబ్బందులను శాశ్వతంగా దూరం చేయడానికే ఈ ఉద్యమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు.

### గత ప్రభుత్వం నిర్వీర్యం చేయడం వల్లే జలాలు అడుగంటాయి..

ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు గతంలోనే ఇంకుడు గుంతల కార్యక్రమాన్ని ఒక యజ్ఞంలా చేపట్టి 100 శాతం ఫలితాలు సాధించారని ఆమె గుర్తుచేశారు. అయితే, గత ప్రభుత్వం ఈ అద్భుతమైన కార్యక్రమాన్ని నిర్వీర్యం చేయడం వల్లే నేడు భూగర్భ జలాలు అడుగంటి తీవ్ర నీటి ఎద్దడి ఏర్పడిందని విమర్శించారు. ప్రస్తుత పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని మళ్లీ సీఎం చంద్రబాబు నాయుడు వారి స్ఫూర్తితో మొక్కల పెంపకం, ఇంకుడు గుంతల నిర్మాణాన్ని ఆచరణలోకి తెచ్చినట్లు పేర్కొన్నారు.

భవిష్యత్తు తరాలకు ఇచ్చే అమూల్యమైన సంపద: ఇంకుడు గుంత అనేది ఖర్చు కాదని, అది మన భవిష్యత్తు తరాలకు ఇచ్చే భరోసా, పెట్టుబడి అని పార్వతమ్మ స్పష్టం చేశారు. ఈరోజు మనం భూమికి అందించే ప్రతి వర్షపు నీటి చుక్కా రేపటి తరానికి అమూల్యమైన సంపదగా మారుతుందని, హరిత ఆంధ్రప్రదేశ్ -- జలసమృద్ధి రాష్ట్ర నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ చైతన్య కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ జనార్ధన్ ఆచారి, 37వ వార్డు ఇంచార్జ్ సుతారు రాఘవేంద్ర, సీనియర్ కార్యకర్త ఇమ్మానియేల్, యూనిట్ ఇంచార్జ్ ఖాదర్, బూత్ ఇంచార్జీలు సుబ్బరాయుడు, వెంకటేశ్వర్లు, శంకర్ తదితర ముఖ్య నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# హరిత రాయబారిగా డిగ్రీ విద్యార్థి



బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూన్ 10: తల్లిదండ్రులు తమ పిల్లలకు చిన్నపాటి పనులు చెప్పిన, వులకరు పలకరు. పిల్లలకు ఏ పనులు చెప్పినా పలకడం లేదు. ఎట్టాగబ్బా! వీళ్ళతో వేగేది అంటూ చాలామంది తల్లిదండ్రులు విసుగు చెందుతూ ఉంటారు. అయితే ఇందుకు భిన్నంగా ఓ సుపుత్రుడు తండ్రికి ఆపద వచ్చిందని, తండ్రికి చేదోడుగా వాదోడుగా ఉండాలంటూ, తాను డిగ్రీ చదువుతున్నప్పటికీ, మొహమాట పడక హరిత రాయబారిగా మారిపోయాడు. బండి ఆత్మకూరు గ్రామపంచాయతీలో హరిత రాయబారిగా పనిచేస్తున్న పెద్దన్న వారం రోజుల క్రితం ఒక ప్రమాదానికి గురి కావడంతో ఎడమ చేయి విరిగిపోయింది. ఈ కారణంగా గ్రామంలో చెత్తాచెదారాన్ని ఎత్తివేసేందుకు పెద్దన్న ఇబ్బందులు పడాల్సి వచ్చింది. ఈ విషయంపై కొడుకు సుమంత్ ను సాయంగా రమ్మని అర్థించాడు. సుమంతు నంద్యాలలోని ఒక ప్రైవేటు కళాశాలలో డిగ్రీ చదువుతున్నాడు. తండ్రి చెత్త బండికి సాయం రమ్మని అడిగిన మేరకు కసురుకోలేదు. గత రెండు రోజుల నుండి చెత్త బండి రిక్షాను ముందుకు తోసుకొని వెళుతూ ఉంటే, తండ్రి పెద్దన్న ఇళ్ల ద్వారా సేకరించిన చెదారాన్ని చెత్త బండిలో వేసుకుంటూ వెళ్తున్నాడు. గ్రామంలో గత రెండు రోజుల నుండి తండ్రి కొడుకులు చెత్తను సేకరించి పనిలో ఉన్నారు. డిగ్రీ చదువుతున్నావు కదా! చెత్త రిక్షాను నడిపేందుకు ఏమి ఇబ్బంది లేదు కదా అని డిగ్రీ విద్యార్థి సుమంత్ ను ప్రశ్నిస్తే, మౌనంగానే చెత్త బండి రిక్షాను తోసుకుంటూ ముందుకు వెళ్తున్నాడు.

## పిల్లల అవసరాలకు భవిత కేంద్రంలో ఉపకరణాలు పంపిణీ.



గడివేముల పల్లెవెలుగు దినపత్రిక మండలం లోని భవిత కేంద్రంలో ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ఉపకరణాలు పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం శ్రీనివాసులు పాల్గొనడం జరిగినది .ఈ కార్యక్రమానికి ప్రత్యేక అవసరాలు గల పిల్లల తల్లిదండ్రులు పాల్గొనడం జరిగినది, విద్యార్థుల ఈ ప్రత్యేక అవసరాల పిల్లలకు ఉపకరణాలైన వీల్ చైర్స్ మరియు మానసిక దివ్యాంగులకు ఎంఆర్ కిట్స్ వినికిడి లోపం ఉన్న విద్యార్థులకు వినికిడి యంత్రాలను ఆలింకో క్యాంపు నందు హాజరైనటువంటి దివ్యాంగులకు ఈ ఉపకరణములను గడివేముల మండలంలోని జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు వారికి పంచడమైనది గడివేముల మండలంలోని భవిత సెంటర్లో ఉన్నటువంటి ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు మొత్తము రెండు వీల్ చైర్స్ మరియు నాలుగు ఎం ఆర్ కిడ్స్ రెండు హీలింగ్ ఎయిడ్స్ డిస్ట్రిబ్యూట్ చేయడం జరిగినది జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ ఈ పరికరాలను ప్రత్యేక అవసరాలు గల పిల్లలు సద్వినియోగం చేసుకోవాలని వాళ్ళ తల్లిదండ్రులకు సలహా ఇచ్చారు ఈ కార్యక్రమానికి వచ్చినటువంటి తల్లిదండ్రులకు వారి పిల్లలకు ప్రత్యేక అవసరాలు గల ఉపాధ్యాయులు ఎస్ ఫకీర్ సాహెబ్ మరియు ఏ ఆంజనేయులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమం ఈ కార్యక్రమానికి భవిత సెంటర్ లో పనిచేస్తున్న ఆయా ఎన్ రాణి పాల్గొనడం జరిగింది.

## మహానందిలో యోగా ఏర్పాట్లను పరిశీలించిన ఆర్డీవో



మహానంది, పల్లె వెలుగు మహానంది పుణ్యక్షేత్రంలో జరిగే యోగా కార్యక్రమ ఏర్పాట్లను నంద్యాల ఆర్డీవో విశ్వనాథ్ పరిశీలించారు. బుధవారం క్షేత్ర పరిసరాలను స్వయంగా పర్యవేక్షించి అధికారులకు పలు సూచనలు, సలహాలు చేశారు. ఈనెల 12న శుక్రవారం నిర్వహించే ఈ యోగా దినోత్సవంలో జిల్లా కలెక్టర్ రాజకుమారితో పాటు ప్రజాప్రతినిధులు, ప్రజలు వేలాదిగా పాల్గొంటారన్నారు. ఇందుకు తగినట్లుగా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఆర్డీవో వెంట తహశీల్దార్ రమాదేవి, ఎంపీడీవో మహబూబ్ దౌల, ఆలయ పర్యవేక్షకులు సుబ్బారెడ్డి, శశిధర్ రెడ్డి,టెంపుల్ ఇన్స్పెక్టర్ నాగ మల్లయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

## నారాయణపురంలో స్మశాన వాటిక శుభ్రం



బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూన్ 10 : బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న నారాయణపురం గ్రామంలోని ఎస్సీ కాలనీలోని స్మశాన వాటికను బుధవారం అధికారులు శుభ్రం చేయించారు. ఎస్సీలకు సంబంధించి స్మశాన వాటిక స్థలంలో కంప చెట్లు పిచ్చి మొక్కలు పెరిగిపోయి అపరిశుభ్రంగా తయారైంది. చనిపోయిన వ్యక్తులను స్మశానానికి తీసుకెళ్లి వెళ్ళేందుకు తాము చాలా ఇబ్బందులు పడుతున్నామని కొద్దికాలం క్రితమే ఎస్సీలు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై గ్రామ స్పెషల్ ఆఫీసర్ అన్నం పురుషోత్తం గ్రామ నాయకులు పెద్దలతో సంప్రదించారు. ప్రత్యేకంగా ప్రోక్ లైనర్ ను ఏర్పాటు చేయించి, కంప చెట్లను తొలగించి స్మశాన రస్తాను శుభ్రం చేయించారు. స్మశానపు రస్తాను మరింత బాగు చేయించేందుకు చర్యలు తీసుకుంటామని స్పెషల్ ఆఫీసర్ పురుషోత్తం పేర్కొన్నారు. ఈ విషయంలో స్పందించిన గ్రామ నాయకులు పెద్దలకు స్పెషల్ ఆఫీసర్ కు ఎస్సీలు కృతజ్ఞతలు తెలియజేశారు.

## మహిళా భద్రత, సైబర్ నేరాలపై పోలీసుల అవగాహన గ్రామసభ



హోళగుంద పల్లె వెలుగు జూన్ 10 హొళగుంద మండలంలోని నేరినికి గ్రామంలో గ్రామసభ నిర్వహించి ప్రజలకు పలు అంశాలపై అవగాహన కల్పించినట్లు ఎస్సై దిలీప్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా మహిళలపై జరుగుతున్న నేరాలు, వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సైబర్ నేరాల నుంచి రక్షణ పొందే మార్గాలు, బాల్య వివాహాల నిర్మూలనపై ప్రజలకు వివరించారు. అలాగే ఐవిఆర్ఎస్ కాల్స్ పర్సెప్షన్ గురించి ప్రజలకు అవగాహన కల్పించి, ప్రభుత్వ సేవలపై ప్రజల అభిప్రాయాలను సరైన విధంగా తెలియజేయాలని సూచించారు. గ్రామంలో శాంతి భద్రతలు పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.గ్రామంలో ఎవరైనా ప్రజాశాంతికి భంగం కలిగించే విధంగా ప్రవర్తించినా, గొడవలకు కారణమైనా లేదా గొడవల్లో పాల్గొన్నా వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామస్తులు చట్టాలను గౌరవించి ప్రశాంత వాతావరణం నెలకొల్పేందుకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కార్పొరేషన్ చైర్‌పర్సన్ కమ్మరి

# పార్వతమ్మను కలిసిన కోసిగి మండల విశ్వబ్రాహ్మణులు

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్‌పర్సన్ కమ్మరి పార్వతమ్మను బుధవారం కోసిగి మండలానికి చెందిన విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు, ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్‌కు వారు ఘనస్వాగతం పలికి, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కోసిగి మండలంలో విశ్వబ్రాహ్మణులు ఎదుర్కొంటున్న పలు సామాజిక, ఆర్థిక, మరియు వృత్తిపరమైన సమస్యలను చైర్‌పర్సన్ దృష్టికి తీసుకువెళ్లారు. విశ్వబ్రాహ్మణులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు మరింత వేగంగా అందేలా చూడాలని, వృత్తి కార్మికులకు అవసరమైన ఆధునిక పనిముట్లు, రుణ సదుపాయాలు కల్పించి ఆదుకోవాలని వారు ఈ సందర్భంగా విన్నవించారు.

సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం: చైర్‌పర్సన్

ప్రతినిధుల విన్నపాలపై చైర్‌పర్సన్ కమ్మరి పార్వతమ్మ సానుకూలంగా స్పందించారు. విశ్వబ్రాహ్మణుల సంక్షేమమే ధ్యేయంగా కార్పొరేషన్ పనిచేస్తుందని, కోసిగి మండల ప్రతినిధులు తమ దృష్టికి తెచ్చిన ప్రతి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా చూస్తానని ఆమె హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కోసిగి మండలానికి చెందిన విశ్వబ్రాహ్మణ సంఘం ముఖ్య నాయకులు, పీఠాధిపతులు మరియు పెద్ద సంఖ్యలో సమాజికవర్గ ప్రతినిధులు పాల్గొన్నారు.

# శ్రీ శాంతి నికేతన్ స్కూల్‌లో సీబీఎస్ఈ ఎలైట్ బ్లాక్ ప్రారంభం.

**విద్యార్థులకు ఆధునిక విద్యా సౌకర్యాల కల్పనకు మరో ముందడుగు.**







పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నంద్యాల పట్టణంలోని శ్రీ శాంతి నికేతన్ స్కూల్‌లో నూతనంగా నిర్మించిన సీబీఎస్ఈ ఎలైట్ బ్లాక్ ప్రారంభోత్సవ కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించారు. స్కూల్ చైర్మన్ సుధాకర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి పలువురు ప్రముఖులు ముఖ్య అతిథులుగా హాజరై ఎలైట్ బ్లాక్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా టీడీపీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండీ ఫిరోజ్ ప్రముఖ న్యాయవాది తాతిరెడ్డి తులసి రెడ్డి , రామకృష్ణ విద్యా సంస్థల అధినేత డాక్టర్ రామకృష్ణ రెడ్డి , క్రాంతినగర్ టీడీపీ నాయకుడు శ్రీనివాసులు , కాపు సంఘ నాయకుడు మిలటరీ శ్రీనివాసులు పాల్గొన్నారు. అతిథులు మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ఆధునిక వసతులు అందించడంలో శ్రీ శాంతి నికేతన్ స్కూల్ యాజమాన్యం చేస్తున్న కృషిని అభినందించారు. నూతనంగా ఏర్పాటు చేసిన సీబీఎస్ఈ ఎలైట్ బ్లాక్ విద్యార్థుల ప్రతిభను మరింత మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ పాఠశాల కరస్పాండెంట్లు వికాస్ స్కూల్ వలి, రాయల్ స్కూల్ ఇషాక్ వలి, నలంద స్కూల్ ఉత్తేజ్, సాయి వాణి స్కూల్ హుస్సేన్ భాషా, నవభారత్ స్కూల్ మోయిన్, అభ్యుదయ స్కూల్ వలి మరియు పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# ‘ఎస్ఐఆర్’కు ప్రతి ఒక్కరూ సహకరించాలి

**● రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం ● ఈ నెల 15 నుండి ఇంటింటికి బిఎల్వోలు ● ప్రజలు పత్రాలు, వివరాలు సిద్ధం చేసుకోవాలి ● కర్నూలు ఆర్వో, కమిషనర్ చల్లా ఓబులేసు**



పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ : దేశవ్యాప్తంగా కేంద్ర ఎన్నికల సంఘం నిర్వహిస్తున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ - ఎస్ఐఆర్) ను విజయవంతంగా పూర్తి చేసేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కర్నూలు నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు కోరారు. బుధవారం స్థానిక వెంకటరమణ కాలనీలోని నగరపాలక సంస్థ కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఎస్ఐఆర్‌పై పవర్ ప్రెజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా ఆర్వో చల్లా ఓబులేసు మాట్లాడుతూ.. ఈ నెల 15 నుండి బూత్ లెవెల్ ఆఫీసర్లు (బీఎల్‌వోలు) ఇంటింటికి వస్తారని, వచ్చినప్పుడు బీఎల్‌వోలు అడిగే పత్రాలను, వివరాలను ప్రజలు ఇప్పుడే సిద్ధం చేసుకోవాలని కోరారు. ప్రస్తుతం బీఎల్‌వోలు మ్యాపింగ్ ప్రక్రియ చేపడుతున్నారని పేర్కొన్నారు.ప్రతి ఓటరుకు రెండు ఎన్యుమరేషన్ ఫారాలు అందజేస్తారని, వాటిలో ఓటరు స్వయంగా పూర్తి చేసి బీఎల్‌వోకు ఇవ్వాల్సి ఉంటుందని తెలిపారు. ఒక ఫారంపై బీఎల్‌వో సంతకం చేసి ఎక్నాలెడ్జ్‌మెంట్‌గా ఓటరుకు అందజేస్తారని చెప్పారు.ప్రజలు తమ ఈపిక్ (ఓటరు గుర్తింపు) కార్డు, రెండు పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. అలాగే 2002 సంవత్సరంలో తాము లేదా తమ కుటుంబ సభ్యులు నమోదు అయి ఉన్న ఓటరు జాబితా, పోలింగ్ కేంద్రం వివరాలు, తల్లిదండ్రులు, తాతలు, అమ్మమ్మలు లేదా నానమ్మల ఈపిక్ కార్డులు అందుబాటులో ఉంటే మ్యాపింగ్ ప్రక్రియ మరింత సులభంగా జరుగుతుందని తెలిపారు. వివాహం తర్వాత ఇతర ప్రాంతాలకు వెళ్లిన మహిళలు, ఇటీవల ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకున్న వారు, తమ కుటుంబ సభ్యుల ఓటరు వివరాలను ముందుగానే సేకరించి ఉంచుకోవాలని సూచించారు. పారదర్శకమైన ఓటరు జాబితా రూపకల్పనలో భాగంగా ప్రతి ఒక్కరూ బీఎల్‌వోలకు సహకరించి ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆర్వో కోరారు. త్వరలో బిఎల్వోలు, బిఎల్ఏలకు అవగాహన కార్యక్రమం నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్‌జివి కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, తహశీల్దార్ రవికుమార్, డిప్యూటీ తహశీల్దార్ ధనుంజయ, మేనేజర్ జునైద్, సూపరింటెండెంట్ రామకృష్ణ, రాజకీయ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి కోసం ప్రత్యేక పూజలు.

**ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి.**



ఆదోని (పల్లె వెలుగు): భారతదేశ స్వాతంత్ర్యానంతరం భారతదేశానికి ప్రధానమంత్రులుగా పనిచేసిన వారందరి కంటే ఎక్కువ కాలం ప్రధాన మంత్రిగా పనిచేసిన గుర్తింపు మన ప్రధాని నరేంద్ర మోడీ దక్కిందని ఎమ్మెల్యే డాక్టర్ పివి పార్థసారథి తెలిపారు. నరేంద్రమోడి ప్రధానమంత్రి 12సంవత్సరాలు పూర్తిచేసుకుని 13 సంవత్సరములోకి అడుగుపెడుతున్న సందర్భంగా మోడీ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఇంకా సాధ్యమైనంత ఎక్కువ కాలం ప్రధానమంత్రిగా కొనసాగుతూ భారతదేశములోని పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి సాధిస్తూ ప్రపంచ దేశాలన్నింటికంటే ఆర్థిక, సామాజిక రాజకీయ వ్యవసాయ వ్యాపార,సైనిక అంతరిక్ష రంగాలలో తిరుగులేని శక్తిగా నిలిపేందుకు నరేంద్ర మోడీ శక్తిని ప్రసాదించాలని అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు పివిన్ మాధవ్ కూడా రాష్ట్రములో భారతీయ జనతా పార్టీని బలోపేతం చేసే శక్తిని మరియు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కోరుతూ ఈరోజు ఆదోని పట్టణములోని శ్రీశ్రీ మంగరాయ ఆంజనేయ స్వామి దేవస్థానము లో ప్రత్యేక పూజలు నిర్వహించామని ఎమ్మెల్యే పార్థసారథి వివరించారు. ముందుగా ఎమ్మెల్యే పార్థసారథి దేవస్థానము వద్దకు చేరుకోగానే దేవస్థానము విచారణ కర్త నఖాతే శ్యాం ప్రసాద్, ఆదోని బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు నఖాతే శ్రీధర్, ఆలయం మేనేజర్ భీమాచార్ ఆలయ ప్రధానార్చకులు గురాచార్ మరియు వేద పండితులు నెరణికి దత్తాత్రేయ శాస్త్రి, గరుడాద్రి రమేష్, వేణుగోపాల్ శర్మ, గరుడాద్రి కార్తీక్ శర్మ మొదలైన బ్రాహ్మణులు పూర్ణకుంభ స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.. ఈ కార్యక్రమములో బిజెపి మాజీ జిల్లా అధ్యక్షులు గునిగిరి నీలకంఠ, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉపేంద్ర నియోజకవర్గ కో కన్వీనర్ నాగరాజు గౌడ్,వెల్లాల మధుసూదన్ శర్మ, బిజెపి మండలాల అధ్యక్షులు వేణుగోపాల్,ఉషారాజు మహబూబ్ బాషా,బు నాగార్జున,దేశాయ్ గిరి, దేశాయ్ రవీంద్ర, దేశాయ్ చక్రవర్తి, నాగేష్, దుర్గాప్రసాద్,పెద్ద ఎత్తున భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# లిఫ్ట్ నిర్లక్ష్యం బలి తీసుకున్న ప్రాణం.

**● వాసవీ ఆలయ కళ్యాణ మండపంలో విషాదం. ● మహిళ మృతితో ఆర్యవైశ్యుల్లో ఆగ్రహ జ్వాలలు. ● భారీ ధర్నాకు సిద్ధమైన బంధువులు,సంఘ నాయకులు.**



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నంద్యాల పట్టణంలోని శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయానికి చెందిన కళ్యాణ మండపంలో జరిగిన లిఫ్ట్ ప్రమాదం విషాదాంతంగా మారింది.వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ సమావేశానికి హాజరైన బేతంచెర్లకు చెందిన సుమారు 50 ఏళ్ల బేమిశెట్టి శారద అనే మహిళ లిఫ్ట్‌లో ఇరుక్కుపోయి తీవ్ర అస్వస్థతకు గురికాగా,చికిత్స పొందుతూ బుధవారం ఉదయం నంద్యాలలోని ఎన్ఐటీసీ ఆసుపత్రిలో మృతి చెందినట్లు సమాచారం.ఈ ఘటనతో ఆర్యవైశ్య సమాజంలో తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయి.

సమావేశం సందర్భంగా లిఫ్ట్‌లోకి వెళ్లిన మహిళ సాంకేతిక లోపంతో గంటల తరబడి చిక్కుకుపోయినట్లు ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు.ఊపిరాడక అపస్మారక స్థితికి చేరుకున్న ఆమెను అతి కష్టం మీద బయటికి తీసి ఆసుపత్రికి తరలించినప్పటికీ పరిస్థితి విషమించి చివరకు మృతి చెందింది.ఊపిరితిత్తులు దెబ్బతినడంతో పాటు మెదడుకు ఆక్సిజన్ సరఫరా నిలిచిపోవడం వల్ల ఆరోగ్యం మరింత క్షీణించినట్లు తెలిసింది. పాలకవర్గ నిర్లక్ష్యమే కారణమంటూ ఆరోపణలు. ఘటన జరిగినప్పటి నుంచి ఆలయ పాలకవర్గం స్పందించిన తీరు పట్ల బాధిత కుటుంబ సభ్యులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.కనీసం పరామర్శించకపోవడం,బాధ్యత స్వీకరించే ప్రయత్నం చేయకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. లిఫ్ట్ నిర్వహణలో జరిగిన నిర్లక్ష్యమే ఈ మరణానికి కారణమని ఆరోపిస్తున్నారు.

### ఆర్యవైశ్యుల్లో ఆగ్రహావేశాలు.

బేతంచెర్లకు చెందిన మహిళ మృతి చెందిందన్న వార్త వ్యాపించడంతో పెద్ద సంఖ్యలో ఆర్యవైశ్యులు,బంధువులు,సంఘ నాయకులు నంద్యాల అమ్మవారి శాల వద్దకు చేరుకున్నట్లు సమాచారం.బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ భారీ ధర్నాకు సిద్ధమైనట్లు తెలుస్తోంది.ఆలయ పాలకవర్గ సభ్యులపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని,మృతురాలి కుటుంబానికి న్యాయం చేయాలని నినాదాలు చేస్తున్నట్లు సమాచారం. పేరు కోసం పదవులా..?? భక్తుల భద్రత ఎవరి బాధ్యత..

“ఆర్యవైశ్య సంఘం ఎందుకు..?? పాలకవర్గం ఎందుకు..?? కేవలం దండలు,శాలువాలు కప్పించుకోవడానికేనా..?? ఆలయ నిర్వహణ,భక్తుల భద్రతపై బాధ్యత లేదా..??” అంటూ పలువురు ఆర్యవైశ్యులు ప్రశ్నిస్తున్నారు.లక్షలాది రూపాయల ఆదాయం ఉన్న ఆలయానికి చెందిన కళ్యాణ మండపంలో లిఫ్ట్‌ల నిర్వహణ కూడా సక్రమంగా చేయకపోతే భక్తుల ప్రాణాలకు ఎవరు బాధ్యత వహిస్తారని నిలదీస్తున్నారు..

### వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు.

ఈ ఘటనపై బాధిత కుటుంబ సభ్యులు నంద్యాల వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు సమాచారం.ఆలయ పాలకవర్గ సభ్యుల నిర్లక్ష్యం కారణంగానే మహిళ మృతి చెందిందని ఆరోపిస్తూ కేసు నమోదు చేసినట్లు తెలుస్తోంది.పోలీసులు ఘటనపై పూర్తి స్థాయి దర్యాప్తు చేపట్టినట్లు సమాచారం..

### ఉద్రిక్తంగా మారుతున్న పరిస్థితులు.

మహిళ మృతితో నంద్యాలలోని ఆర్యవైశ్య వర్గాల్లో తీవ్ర ఆందోళన నెలకొంది.అమ్మవారి శాల వద్ద భారీగా ప్రజలు చేరుకోవడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారే అవకాశాలు కనిపిస్తున్నాయి.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు అప్రమత్తమైనట్లు తెలుస్తోంది..

ఒక మహిళ ప్రాణం కోల్పోయిన తర్వాత కూడా స్పందించని పాలకవర్గం కొనసాగడం సమంజసమేనా..?? నిర్లక్ష్యానికి బాధ్యులెవరు..?? భక్తుల ప్రాణ భద్రతకు హామీ ఎవరు ఇస్తారు..?? అనే ప్రశ్నలు ఇప్పుడు నంద్యాల జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయి.

# ఏపీ ఎన్జీవోస్ రాష్ట్ర అధ్యక్షుడితో మైనారిటీ ప్రతినిధుల సమావేశం.

**● సర్ ప్రక్రియ పై మైనారిటీ వర్గాల ఆందోళనల నివృత్తికి సహకారం కోరుతూ ● ఎం హెచ్ పి యస్ రాష్ట్ర అధ్యక్షుడు ఫరూఖ్ షబ్లీ ఆధ్వర్యంలో మైనారిటీ ప్రతినిధుల సమావేశం.**



ఆదోని (పల్లె వెలుగు): ఎన్నికల సంఘం చేపడుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్ ) ప్రక్రియ నేపథ్యంలో మైనారిటీ వర్గాలలో నెలకొన్న భయాందోళనలు, అపోహలను నివృత్తి చేయడంతో పాటు అవసరమైన అవగాహన కల్పించేందుకు సహకారం అందించాలని కోరుతూ మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు, ఫరూఖ్ షబ్లీ ఆధ్వర్యంలోని ప్రతినిధి బృందం ఎ పి యన్ జి ఓస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎ. విద్యాసాగర్ తో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించి చర్చలు జరిపింది.

ఈ సందర్భంగా ఫరూఖ్ షబ్లీ మాట్లాడుతూ, మైనారిటీ వర్గాలలో ఇప్పటికీ అధిక సంఖ్యలో ప్రజలు నిరక్షరాస్యులుగా ఉన్న నేపథ్యంలో (సర్) ప్రక్రియపై అనవసర అపోహలు, ఓటు హక్కు కోల్పోతామనే భయాలు కొంతమందిలో కనిపిస్తున్నాయని తెలిపారు. ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని రాష్ట్రంలోని 55 అసెంబ్లీ నియోజకవర్గాల్లో అధిక శాతం మైనారిటీ ఓటర్లు ఉన్నందున,సామాజిక బాధ్యత కలిగిన ఇద్దరు చొప్పున మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి ప్రతినిధులను నియమించినట్లు వెల్లడించారు. అలాగే సర్ ప్రక్రియ పూర్తయ్యేంత వరకు రాష్ట్ర కార్యాలయం ఆధ్వర్యంలో ప్రత్యేక కాల్ సెంటర్‌ను నిర్వహిస్తూ మైనారిటీ ప్రజలకు అవసరమైన సమాచారం, మార్గదర్శకత్వం అందిస్తున్నట్లు పేర్కొన్నారు.

ఓటర్ల తనిఖీ ప్రక్రియలో భాగంగా బూత్ లెవెల్ అధికారులు విధులు నిర్వహించే సమయంలో మైనారిటీ ఓటర్లకు సంబంధించిన అవగాహన లోపాలు లేదా ఇతర సమస్యలు ఎక్కడైనా ఎదురైతే, ఎన్నికల సంఘం నిబంధనలు మరియు చట్టపరమైన పరిధిలో ప్రజలకు అవసరమైన సహకారం అందించేందుకు తమ సంస్థ సిద్ధంగా ఉందని ఫారూఖ్ షబ్లీ తెలిపారు. ఈ మేరకు సంబంధిత ప్రాంతాల్లో తమ ప్రతినిధులకు చట్ట పరంగా సహకరించాలని విద్యాసాగర్ ని కోరారు.

ఈ సందర్భంగా స్పందించిన ఏపీ ఎన్జీవోస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎ. విద్యాసాగర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు ఎన్నికల సంఘం ఆదేశాలు, నియమావళికి కట్టుబడి అత్యంత పారదర్శకంగా, బాధ్యతాయుతంగా సర్ ప్రక్రియను నిర్వహిస్తారని తెలిపారు. బూత్ స్థాయిలో రాజకీయ పార్టీల ప్రతినిధులు కూడా ఈ ప్రక్రియలో భాగస్వాములుగా ఉంటారని పేర్కొన్నారు. మైనారిటీ ఓటర్లలో అవగాహన పెంపొందించేందుకు యం హెచ్ పి యస్ ముందుకు రావడం శుభపరిణామమని, సమాజ హితం కోసం పనిచేసే సంస్థలకు ఉద్యోగుల సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు.

ఎన్నికల అధికారులు తనిఖీ కోసం వచ్చినప్పుడు ఓటర్లు ఎన్నికల సంఘం సూచించిన అవసరమైన పత్రాలను సిద్ధంగా ఉంచుకొని సహకరించాలని, ఎటువంటి భయాందోళనలకు గురికావాల్సిన అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు.

మైనారిటీ ఓటర్ల రాజ్యాంగబద్ధ ఓటు హక్కు పరిరక్షణతో పాటు ఎన్నికల సంఘం నిర్వహిస్తున్న సర్ ప్రక్రియ విజయవంతంగా పూర్తయ్యేందుకు ప్రభుత్వ ఉద్యోగులు, సామాజిక సంస్థలు, ప్రజలు సమన్వయంతో పనిచేయాలని సమావేశంలో అభిప్రాయపడినట్లు ఫారూఖ్ షబ్లీ తెలిపారు.


ఈ సమావేశంలో ఏపీ ఎన్జీవోస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.వి. రమణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.డి. జాని పాషా పాల్గొన్నారు.


అలాగే సూఫీ మత గురువు మౌలానా అల్తాఫ్ రజా, ఎమ్ హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మౌలానా హుస్సేన్, సిటీ జామియత్ అహ్లె హదీస్ అధ్యక్షులు మౌలానా నసీర్ అహ్మద్ ఉమ్రి, ముఫ్తీ అబిద్ ఖాసిమి, అబ్దుల్ రహీద్, అబ్దుల్ ఘని తదితర ప్రముఖులు పాల్గొన్నారు.


# ఎరువుల దుకాణాలను ఆకస్మిక తనిఖీ చేసిన జాయింట్ కలెక్టర్.

**➤ అవకతవకలకు పాల్పడితే చర్యలు తప్పవు జాయింట్ కలెక్టర్.**

**➤ పారదర్శకమైన విక్రయాలు చేపట్టాలని అధికారులు ఆదేశం.**







ఆదోని (పల్లె వెలుగు): ఈ రోజు జాయింట్ కలెక్టర్ ఆదోనిలోని వెంకటేశ్వర ఫర్టిలైజర్స్ మరియు భీమేశ్వర ఫర్టిలైజర్స్ ఎరువుల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.తనిఖీ సందర్భంగా భీమేశ్వర ఫర్టిలైజర్స్ వద్ద నిన్న జరిగిన యూరియా మరియు డీఏపీ ఎరువుల విక్రయాలకు సంబంధించిన రికార్డులను పరిశీలించగా, ఐఎఫ్ఎమ్ఎస్ మరియు ఏపీ ఏఐఎంఎస్ విక్రయాల మధ్య 2 బస్తాల వ్యత్యాసం ఉన్నట్లు గమనించారు. ఈ విషయమై దుకాణ యజమానిని ప్రశ్నించగా, ఏ పి ఏ ఐ ఎం ఎస్ యాప్ వినియోగం ప్రారంభించి కేవలం రెండు రోజులే కావడంతో యాప్ నిర్వహణలో పూర్తిస్థాయి అవగాహన ఇంకా కలగలేదని వివరించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మండల వ్యవసాయ అధికారి (ఎం ఏ ఓ) మరియు సహాయ వ్యవసాయ సంచాలకులు (ఏ డి ఏ)లకు పలు సూచనలు చేశారు. జిల్లాలోని అన్ని ఎరువుల డీలర్లకు ఏ పి ఏ ఐ ఎం ఎస్ యాప్ వినియోగంపై సమగ్ర అవగాహన కల్పించాలని, యాప్ ద్వారా ఎరువుల విక్రయాలు సక్రమంగా నమోదు అయ్యేలా చూడాలని ఆదేశించారు. అలాగే ఐఎఫ్ఎమ్ఎస్ మరియు ఏపీ ఏఐఎంఎస్ విక్రయాల మధ్య ఎటువంటి వ్యత్యాసాలు లేకుండా నిరంతర పర్యవేక్షణ నిర్వహించి, పారదర్శకంగా ఎరువుల పంపిణీ జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతులకు ఎరువుల సరఫరా వ్యవస్థను మరింత సమర్థవంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు వ్యవసాయ శాఖ అధికారులు మరియు ఎరువుల డీలర్లు సమన్వయంతో పనిచేయాలని జాయింట్ కలెక్టర్ సూచించారు.

# కర్నూలు జిల్లా అభివృద్ధే లక్ష్యంగా సమీక్షా సమావేశం.



ఆదోని (పల్లె వెలుగు): కర్నూలు జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి నిమ్మల రామానాయుడు మరియు మంత్రి టీజీ భరత్ పేర్కొన్నారు. కర్నూలు జిల్లా అభివృద్ధి, పెండింగ్‌లో ఉన్న ప్రజా సమస్యల పరిష్కారం, ప్రభుత్వ సంక్షేమ మరియు అభివృద్ధి కార్యక్రమాల అమలు తీరుపై విజయవాడలోని జలమండలి కార్యాలయంలో జిల్లా ప్రజాప్రతినిధులు,పార్టీ నాయకులతో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కర్నూలు పార్లమెంట్ సభ్యులు బస్తిపాటి నాగరాజు, పత్తికొండ ఎమ్మెల్యే కె.ఈ. శ్యాంబాబు, ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బి.వి. జయ నాగేశ్వర్ రెడ్డి, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ, జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు యాదవ్, ఆదోని నియోజకవర్గ ఇన్‌ఛార్జి మీనాక్షి నాయుడు, మంత్రాలయం నియోజకవర్గ ఇన్‌ఛార్జి రాఘవేంద్ర రెడ్డి, ఆలూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి వైకుంఠం జ్యోతి తదితరులు పాల్గొన్నారు. సమావేశంలో జిల్లాలో రహదారులు, తాగునీటి సదుపాయాలు, సాగునీటి ప్రాజెక్టులు, విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు, గ్రామీణాభివృద్ధి, పట్టణ మౌలిక వసతుల కల్పన వంటి కీలక అంశాలపై సమగ్రంగా చర్చించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం పెంచుతూ అభివృద్ధి పనులను మరింత వేగవంతం చేయాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ జిల్లాకు సంబంధించిన పలు అభివృద్ధి అవసరాలను మంత్రుల దృష్టికి తీసుకెళ్లారు. జిల్లా ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేయాలని ఆమె కోరారు. జిల్లా అభివృద్ధి విషయంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు సమిష్టిగా పనిచేస్తూ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని మంత్రులు సూచించారు. కర్నూలు జిల్లాను రాష్ట్రంలో ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని వారు స్పష్టం చేశారు.

# రాష్ట్ర ఉత్తమ వార్డెన్ బి. బెన్నమ్మకు ఘన సన్మానం!

**- జేఏసీ ఆధ్వర్యంలో అభినందన సభ**

**- ఆమె సేవలు ఆదర్శప్రాయం: విద్యార్థి సంఘాల నాయకులు**



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో రాష్ట్ర ప్రభుత్వ ఉత్తమ హాస్టల్ వార్డెన్ అవార్డు గ్రహీత, కర్నూలు సాంఘిక సంక్షేమ బాలికల కళాశాల హాస్టల్ నెం.1 వార్డెన్ బి. బెన్నమ్మను ఎస్సీ, ఎస్టీ విద్యార్థి సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జేఏసీ రాష్ట్ర నాయకులు రాగిరి చంద్రప్ప, కాసారపు వెంకటేష్ మాట్లాడుతూ.. పేద, అణగారిన వర్గాల నుంచి వచ్చే విద్యార్థినుల సంక్షేమం, విద్యాభివృద్ధి కోసం బెన్నమ్మ అందిస్తున్న సేవలు ఎంతో అభినందనీయమన్నారు. ఆమె నిరంతర కృషిని గుర్తించే రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రతిష్టాత్మక అవార్డును అందజేసిందని కొనియాడారు. హాస్టల్ నిర్వహణలో పారదర్శకత, విద్యార్థినులలో క్రమశిక్షణ పెంపొందించడం, వారిని ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దడంలో ఆమె సేవలు తోటి ఉద్యోగులకు ఆదర్శప్రాయంగా నిలుస్తాయని పేర్కొన్నారు. భవిష్యత్తులోనూ ఆమె ఇదే సేవా స్ఫూర్తిని కొనసాగిస్తూ, మరింత మంది విద్యార్థుల అభ్యున్నతికి తోడ్పడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీఎస్ఎఫ్ నాయకులు అంజి నాయక్, రాము నాయక్ తదితరులు పాల్గొని బెన్నమ్మకు శాలువా కప్పి, పూలమాలలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# నంద్యాల క్రాంతినగర్లో కార్మిక రాజ్య బీమా సంస్థ (ఈఎస్ఐసి) నూతన శాఖ కార్యాలయం ప్రారంభం.




పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. కార్మిక రాజ్య బీమా పథకం ( ఈ ఎస్ ఐ స్కీమ్) పరిధిలోని బీమా పొందిన కార్మికులు మరియు వారి కుటుంబ సభ్యులకు మెరుగైన సేవలు అందించేందుకు నంద్యాల పట్టణంలోని క్రాంతినగర్లో ఏర్పాటు చేసిన కార్మిక రాజ్య బీమా సంస్థ (ఈ ఎస్ ఐ సి) నూతన శాఖ కార్యాలయాన్ని ఈరోజు కార్మిక రాజ్య బీమా సంస్థ ఉప ప్రాంతీయ కార్యాలయం, తిరుపతి జాయింట్ డైరెక్టర్ శ్రీ డి. రాధాకృష్ణ ప్రారంభించారు.

నూతన శాఖ కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఈఎస్ఐసి ఉప ప్రాంతీయ కార్యాలయం, తిరుపతికి చెందిన అసిస్టెంట్ డైరెక్టర్లు మధుసూదన్ , రామకృష్ణ , జేడీఐఎంఎస్ కడప జాయింట్ డైరెక్టర్ డా. అబ్దుల్ కరీం , ఈఎస్ఐసి శాఖ కార్యాలయం, కర్నూలు బ్రాంచ్ మేనేజర్ బి. దుర్గా ప్రసాద్ , రామకృష్ణ ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూషన్స్ చైర్మన్ రామకృష్ణ , నంద్యాల ప్రాంతంలోని ప్రముఖ యజమానుల ప్రతినిధులు, సుజలా పైప్స్, మహా సిమెంట్, జేఎస్ డబ్ల్యూ సంస్థల ప్రతినిధులు, బీమా పొందిన వ్యక్తులు (ఐపీఎస్), ఇన్సూరెన్స్ మెడికల్ ఆఫీసర్లు (ఐ ఎం ఓ ఎస్), ఈఎస్ఐసి అధికారులు, సిబ్బంది, అలాగే ఈఎస్ఐసి స్టాఫ్ యూనియన్ తిరుపతి జాయింట్ సెక్రటరీ ఎం. రాజేష్ మరియు వైస్ ప్రెసిడెంట్ ఎల్. సందీప్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ డైరెక్టర్ డి. రాధాకృష్ణ కార్మిక రాజ్య బీమా పథకం ద్వారా అందించబడుతున్న వివిధ సామాజిక భద్రతా ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా డిపెండెంట్ బెనిఫిట్ పథకం గురించి వివరించి, అర్హులైన బీమా పొందిన వ్యక్తులకు డిపెండెంట్ బెనిఫిట్ సర్టిఫికెట్లను అందజేశారు. అదేవిధంగా, బీమా పొందిన వ్యక్తుల పిల్లలకు ఈఎస్ఐసి కోటా ద్వారా ఎంబీబీఎస్ , బీడీఎస్ కోర్సుల్లో నామమాత్రపు ఫీజుతో ప్రవేశం పొందే అవకాశాల గురించి వివరించి, కార్యక్రమానికి హాజరైన సభ్యులకు సమగ్ర సమాచారం అందించారు.

నంద్యాల శాఖ కార్యాలయం ద్వారా జిల్లాలోని 1,035 మంది యజమానులు మరియు 17,958 మంది బీమా పొందిన వ్యక్తులకు వైద్య, నగదు మరియు ఇతర సామాజిక భద్రతా ప్రయోజనాలు మరింత సమర్థవంతంగా అందుబాటులోకి రానున్నాయని ఆయన తెలిపారు.

# పచ్చిరొట్ట ఎరువులతో ప్రయోజనాలు



మహానంది, పల్లె వెలుగు పచ్చిరొట్ట ఎరువులతో బహుళ ప్రయోజనాలు చేకూరుతాయని వ్యవసాయ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ ఎం.జోత్స్న కిరణమై, డాక్టర్ టి.గణేష్, డాక్టర్ వి. ఎ ఎ చంద్రబోస్ పేర్కొన్నారు. బుధవారం మహానంది మండలంలోని తిమ్మాపురం, అబ్బీపురం గ్రామాల్లో మహానంది వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ వి. జయలక్ష్మి ఆధ్వర్యంలో 'ఖేత్ బచావో అభియాన్'పై రైతులతో గ్రామసభలు నిర్వహించారు. వారు మాట్లాడుతూ.. భూసార పరీక్షల ఆధారంగా ఎరువులు వాడాలన్నారు.నేల సారవంత పెంపుదల, కాలుష్యాన్ని అరికట్టడానికి అభిలంబించవలసిన వివిధ పద్ధతులను రైతులకు వివరించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల విద్యార్థులు, రైతులు పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్ 6.7 8 9 తరగతులు దరఖాస్తు చేసుకోవాలని



ఎమ్మిగనూరు పల్లె వెలుగు జూన్ ఎమ్మిగనూరు మండలంలో కడివెల్ల మోడల్ స్కూల్లో ప్రవేశాలకు దరఖాస్తులు తీసుకోవాలి 2026-27 విద్యా సంవత్సరానికి ఆంధ్రప్రదేశ్ మోడల్ స్కూల్లో మిగిలి ఉన్న 6వ తరగతి, 7వ తరగతి, 8వ తరగతి, 9వ తరగతి మరియు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రవేశాల కోసం అర్హులైన విద్యార్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానించబడుతున్నాయి. దరఖాస్తుల స్వీకరణ 10-06-2026 నుండి 20-06-2026 వరకు జరుగుతుంది. 6వ తరగతి నుండి 9వ తరగతి వరకు ప్రవేశాల కోసం 24-06-2026న ప్రవేశ పరీక్ష నిర్వహించబడుతుంది. ఎంపికైన అభ్యర్థుల జాబితా 25-06-2026న ప్రకటించబడుతుంది. సర్టిఫికేట్ పరిశీలన మరియు ప్రవేశాలు 26-06-2026న నిర్వహించబడతాయి. విద్యార్థులు తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. మిగిలిన ఖాళీలను స్థానిక మరియు స్థానికేతర అభ్యర్థుల నుండి నిబంధనల ప్రకారం భర్తీ చేయబడును. అర్హులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని వెంటనే దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ వారు తెలిపారు

# విద్యుత్ తీగలు తగిలి గేదె మృతి



బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూన్ 10 : బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న కాకనూరు గ్రామంలో విద్యుత్ తీగలు తగిలి 80000 రూపాయల విలువివ చేసే గేదె మృతి చెందింది. కాకునూరు గ్రామానికి చెందిన గొల్ల ఈశ్వరమ్మ గ్రామ పరిధిలోని కుందునది పొలాల దగ్గర గేదెలను మేపుకుంటూ ఉండగా పొలాల్లో ఉన్న విద్యుత్ తీగలు తగిలి అక్కడికక్కడే మృతి చెందింది. పాడి పెంపకం పైనే ఆధారపడి కుటుంబాన్ని పోషించుకుంటున్నామని, ఈ తరుణంలో తమ గేద మృతి చెందడం బాధాకరంగా ఉందని, ఈ విషయంపై ప్రభుత్వం ఆదుకొని తమను ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# కార్యకర్తలు ఐక్యమత్యంతో పనిచేయాలి



మహానంది, పల్లె వెలుగు పార్టీ కార్యకర్తలు ఐక్యమత్యంతో ఉండి పనిచేయాలని తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు జనార్దన్ రెడ్డి, మండల క్లస్టర్ ఇంచార్జి నరాల చంద్రమౌళీశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మహానందిలోని తెలుగుదేశం తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద సర్ పై మండల స్థాయి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు ఇప్పటి నుంచే పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గోపవరం సొసైటీ చైర్మన్ గంగవరపు ఉమామహేశ్వర్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు మారెడ్డి సుబ్రహ్మణ్యం, దస్తగిరి, లక్ష్మీనారాయణ,యూనిట్ ఇన్చార్జులు,బూత్ కన్వీనర్లు, ఏజెంట్లు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# రైతు ట్రాన్స్ఫార్మర్ తీగల చోరి



ఆళ్లగడ్డప్రతినిధి , జూన్ 10 పల్లె వెలుగు ఆళ్లగడ్డ మండలం నల్లగట్ల గ్రామంలో రైతు ట్రాన్స్ఫార్మర్ తీగలను బుధవారం దొంగలు చోరి చేశారు. గ్రామానికి చెందిన రైతు సత్యం రెడ్డి పొ లంలో వ్యవసాయానికి సంబంధించిన ట్రాన్స్ఫార్మర్ను ఏర్పాటు చేసుకొన్నాడు. మంగళవారం రాత్రి బాగానే ఉందని ఉదయం 8 గంటలకు పొలం వద్దకు వచ్చి చూస్తే ట్రాన్స్ ఫా ర్మరు' సిమెంట్ దిమ్మె నుంచి కింద పడేసి దాని లోని భాగాలను చోరి చేసి తీసుకెళ్లారని బాధిత రైతు తెలిపారు. 15 ఏళ్ల కిందట రూ.30 వేలు కట్టి ట్రాన్స్ ఫార్మర్ బిగించామని తెలిపారు. విషయాన్ని పోలీసులకు, విద్యుత్ అధికారులు పిర్యాదు చేశామని తమకు న్యాయం చేయ్యాలని బాధిత రైతు కోరారు.

# కర్నూలు సమగ్ర అభివృద్ధే లక్ష్యం: జిల్లా ఇంచార్జి మంత్రి నిమ్మల రామానాయుడు



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో కర్నూలు జిల్లాను అన్ని రంగాల్లో సమగ్రంగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని జిల్లా ఇంచార్జి మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు. విజయవాడలోని జలమండలి కార్యాలయంలో బుధవారం కర్నూలు జిల్లా అభివృద్ధిపై ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లా ఇంచార్జి మంత్రి నిమ్మల రామానాయుడు, రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ గుప్తా సంయుక్తంగా ఈ సమావేశానికి నేతృత్వం వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులు, ప్రజా సమస్యలు, భవిష్యత్తు కార్యాచరణపై ప్రజాప్రతినిధులు, పార్టీ నియోజకవర్గ ఇంచార్జిలతో సుదీర్ఘంగా చర్చించారు.

**ప్రజాసమస్యల పరిష్కారమే పరమావధి:**

జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో మౌలిక వసతుల కల్పన, సాగునీరు, తాగునీటి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు మంత్రులు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులు, ఇంచార్జిలు క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉంటూ, సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని సూచించారు. అందరి ఉమ్మడి భాగస్వామ్యంతో కర్నూలు జిల్లాను ప్రగతి పథంలో ముందుకు తీసుకెళ్తామని భరోసా ఇచ్చారు.

సమావేశంలో పాల్గొన్న ప్రముఖులు: ఈ ప్రతిష్టాత్మక సమావేశంలో జిల్లాకు చెందిన పలువురు కీలక నేతలు పాల్గొని తమతమ నియోజకవర్గాల సమస్యలను మంత్రుల దృష్టికి తీసుకెళ్లారు. పాల్గొన్న వారిలో: బస్తిపాటి నాగరాజు (కర్నూలు పార్లమెంట్ సభ్యులు) కె.ఈ. శ్యాంబాబు (పత్తికొండ శాసనసభ్యులు) జయ నాగేశ్వర్ రెడ్డి (ఎమ్మిగనూరు శాసనసభ్యులు) బొగ్గుల దస్తగిరి (కోడుమూరు శాసనసభ్యులు) గుడిసె కృష్ణమ్మ (జిల్లా అధ్యక్షురాలు) నాగరాజు యాదవ్ (ప్రధాన కార్యదర్శి) మీనాక్షి నాయుడు (ఆదోని నియోజకవర్గ ఇంచార్జి) రాఘవేంద్ర రెడ్డి (మంత్రాలయం నియోజకవర్గ ఇంచార్జి) వైకుంఠం జ్యోతి (ఆలూరు నియోజకవర్గ ఇంచార్జి) జిల్లా ప్రగతికి సంబంధించిన పలు కీలక ప్రాజెక్టులపై ఈ సమావేశంలో సానుకూల నిర్ణయాలు తీసుకున్నట్లు సమాచారం.

# కర్నూలులో వ్యక్తిని బెదిరించి నగదు వసూలు చేసిన నలుగురు అరెస్ట్!



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో రహదారిపై వెళ్తున్న ఒక వ్యక్తిని అడ్డగించి, ప్రాణభయానికి గురిచేసి డబ్బులు వసూలు చేసిన నలుగురు నిందితులను కర్నూలు త్రీటౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుండి ఒక కారును, రూ. 3,000 నగదును స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించారు.

ఘటన వివరాలు:

పోలీసుల కథనం ప్రకారం... ఈ నెల 5వ తేదీన (05.06.2026) మధ్యాహ్నం సుమారు 12 గంటల సమయంలో కర్నూలులోని మాధవ నగర్ పరిధిలో గల శ్రీ శిల్పా క్యాటరింగ్ ముందు చాకలి శేఖర్ (54) అనే వ్యక్తి నడుచుకుంటూ వెళ్తున్నాడు. ఆ సమయంలో ఒక టాటా ఇండికా విస్టా కారు (నెంబర్ ఘ్రా21ఘా 3031) లో వచ్చిన నలుగురు వ్యక్తులు శేఖర్‌ను అడ్డగించారు.

"నువ్వు ఎక్కడికి వెళ్తున్నావు? ఏవేవో అసాంఘిక కార్యక్రమాలు చేస్తున్నావు. నీ వద్ద ఉన్న డబ్బులు మాకు ఇవ్వకుంటే నిన్ను ఇక్కడే చంపేస్తాం" అని గొంతు గట్టిగా పట్టి నొక్కి, ఊపిరి ఆడకుండా చేసి తీవ్రంగా బెదిరించారు. ప్రాణభయంతో వణికిపోయిన శేఖర్ తన నిక్కర్ జేబులో ఉన్న రూ. 5,000 నగదును వారికి ఇచ్చేశాడు. డబ్బులు లాక్కున్న నిందితులు వెంటనే కారులో అక్కడి నుంచి పరారయ్యారు.

పోలీసుల చాకచక్యం -- అరెస్ట్:

బాధితుడి ఫిర్యాదు మేరకు కర్నూలు త్రీటౌన్ పోలీసులు కేసు (జతీ చీశ:- 159/2026, ఖ/రా 308(5) తీ/ష ావష 3(5) దీచీూ ాఖు-2023) నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ క్రమంలో నిందితుల గురించిన ఖచ్చితమైన సమాచారం అందుకున్న త్రీటౌన్ ఇన్స్పెక్టర్ ఆదేశాల మేరకు, సబ్ ఇన్స్పెక్టర్ చంద్ర శేఖర్ రెడ్డి తన సిబ్బందితో కలిసి రంగంలోకి దిగారు.

బుధవారం మధ్యాహ్నం 12:00 గంటల ప్రాంతంలో సి.పి.ఎం కొట్టాల వద్ద, జోహారాపురం గ్రామ పరిధిలో నిందితులను పోలీసులు చుట్టుముట్టి అదుపులోకి తీసుకున్నారు.

నిందితుల వివరాలు:

అరెస్ట్ అయిన వారిలో:

దాదపోగు శివకృష్ణ (39) -- బంగారుపేట (ప్రస్తుతం నూర్ చికెన్ సెంటర్ వద్ద నివాసం, కర్నూలు టౌన్). సయ్యద్ ఇక్బాల్ బాషా (37) -- బాలాజీ నగర్, కర్నూలు టౌన్. సయ్యద్ రహిమాన్ అలియాస్ బాబు అలియాస్ బబ్లూ (46) -- కొత్తపేట, కర్నూలు టౌన్. షేక్ షేక్షావలి అలియాస్ టిల్లు (37) -- ఆవుకు గ్రామం మరియు మండలం, నంద్యాల జిల్లా (ప్రస్తుతం బాలాజీ నగర్, కర్నూలు). నిందితుల నుంచి రూ. 3,000 నగదుతో పాటు నేరానికి ఉపయోగించిన విస్టా కారును స్వాధీనం చేసుకున్నామని, వారిని కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించినట్లు త్రీటౌన్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఒక ప్రకటనలో తెలిపారు.

# కర్నూలులో పందుల రాబరీ ముఠా గుట్టురట్టు: ఇద్దరు అరెస్ట్!

**● రూ.3 లక్షల విలువైన 30 పందులు, బొలెరో వాహనం స్వాధీనం ● నకిలీ నంబర్ ప్లేట్లతో దొంగతనాలు.. అడ్డుకుంటే దాడులు ● మరో ముగ్గురు నిందితుల కోసం పోలీసుల గాలింపు**



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో కర్నూలు నగరంలో సంచలనం సృష్టించిన పందుల రాబరీ (దోపిడీ) కేసులో ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుండి రూ. 3 లక్షల విలువైన 30 పందులతో పాటు దొంగతనానికి ఉపయోగించిన బొలెరో సిటీ పికప్ వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు.

**ఘటన వివరాలు:**

పోలీసుల కథనం ప్రకారం... గత నెల మే 28వ తేదీన కర్నూలు నగరంలోని వీకర్ సెక్షన్ కాలనీలో ఒక ముఠా ప్రణాళికాబద్ధంగా 30 పందులను దొంగిలించింది. ఆ సమయంలో దొంగతనాన్ని అడ్డుకోవడానికి ప్రయత్నించిన యజమానులపై నిందితులు విచక్షణారహితంగా దాడికి తెగబడ్డారు. ఈ దారుణ ఘటనపై బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు రాబరీ కేసు నమోదు చేశారు.

**పోలీసుల స్పెషల్ డ్రైవ్ -- మునగాలపాడు వద్ద అరెస్ట్:**

ఈ కేసును సవాల్‌గా తీసుకున్న త్రీటౌన్ పోలీసులు నిందితులను పట్టుకునేందుకు రంగంలోకి దిగారు. సీఐ విక్రమసింహ, ఎస్ఐ చంద్రశేఖర్ రెడ్డి, పీసీలు మురళి, గోవిందు, శ్రీనివాసులుతో కూడిన ప్రత్యేక బృందం నిందితుల కదలికలను నిరంతరం ట్రాక్ చేసింది. ఈ క్రమంలో నిన్న (మంగళవారం) సాయంత్రం మునగాలపాడు శివారులో పక్కా సమాచారంతో దాడి చేసి, బెంగళూరుకు చెందిన పరశురాంతో పాటు మరో మైనర్ బాలుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

**నకిలీ నంబర్ ప్లేట్లు.. కూల్‌డ్రింక్ సీసాలతో దాడులు:**

నిందితులను విచారించగా పలు దిగ్భ్రాంతికర విషయాలు వెలుగులోకి వచ్చాయి. దొంగతనాలు చేసే సమయంలో పోలీసులకు, ప్రజలకు దొరకకుండా ఉండేందుకు వీరు వివిధ ప్రాంతాలలో వాహనాలకు వేర్వేరు నంబర్ ప్లేట్లు మారుస్తూ మాయచేసేవారని విచారణలో తేలింది. అలాగే, తాము దొంగతనం చేస్తున్నప్పుడు ఎవరైనా అడ్డు వస్తే వారిపై దాడి చేయడానికి వీరు వాహనంలో కూల్‌డ్రింక్ సీసాలు, రాళ్లు ఉంచిన క్రేట్లను సిద్ధంగా ఉంచుకునేవారని పోలీసులు తెలిపారు.

**స్వాధీనం చేసుకున్న సొత్తు:**

నిందితుల నుంచి దొంగిలించిన 30 పందులతో పాటు, నేరానికి ఉపయోగించిన ఖా-15-ఆా-7773 నంబర్ గల బొలెరో సిటీ పికప్ వాహనాన్ని, దాడులకు వాడే సీసాలు, రాళ్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వీటి మొత్తం విలువ సుమారు రూ. 3 లక్షలు ఉంటుందని అంచనా. అరెస్ట్ చేసిన ఇద్దరినీ న్యాయస్థానంలో హాజరుపరిచి, రిమాండ్‌కు తరలించారు.

**మరో మూడు చోట్ల కూడా చోరీలు.. ముగ్గురు పరారీ:**

ఈ ముఠాలో బెంగళూరుకు చెందిన శ్రీను, కర్ణాటక భాగల్‌కోట్ జిల్లాకు చెందిన లక్ష్మణ్, ఎల్లప్ప, అలాగే సింధనూరుకు చెందిన మారుతి కూడా సభ్యులుగా ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. వీరంతా కలిసి గత నెలలో ధోన్, ప్యాపిలి, శాంతినగర్ తదితర ప్రాంతాల్లో జరిగిన పందుల దొంగతనాలకు కూడా పాల్పడినట్లు విచారణలో తేలింది. ప్రస్తుతం పరారీలో ఉన్న మరో ముగ్గురు నిందితుల కోసం పోలీసులు గాలింపు చర్యలను ముమ్మరం చేశారు.

# ఓటర్ల జాబితా సవరణపై ప్రత్యేక అవగాహన సదస్సు

**☛టీడీపీ ఆదేశాల మేరకు బూత్ స్థాయి ప్రతినిధులకు శిక్షణ**

**☛ముఖ్య అతిథిగా హాజరైన పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి**



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో కర్నూలు నగరంలోని దేవి ఫంక్షన్ హాల్‌లో బుధవారం పాణ్యం నియోజకవర్గ స్థాయి ప్రత్యేక ఓటరు సవరణ (ా×=) అవగాహన సమావేశం ఘనంగా జరిగింది. పాణ్యం ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి గౌరు చరిత రెడ్డి అధ్యక్షతన ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ సమావేశంలో ఓర్వకల్లు, కల్లూరు, పాణ్యం, గడివేముల మండలాలు, అలాగే కల్లూరు అర్బన్ పరిధిలోని 16 వార్డులకు చెందిన బూత్ ఇన్‌చార్జులు, గ్రామ నాయకులు, యూనిట్ ఇన్‌చార్జులు, మరియు క్లస్టర్ ఇన్‌చార్జులకు ఓటరు జాబితా సవరణ ప్రక్రియ (ా×=) పై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేలా, జాబితాలో తప్పులను సరిదిద్దేలా నాయకులు, కార్యకర్తలు క్షేత్రస్థాయిలో చురుగ్గా పనిచేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

**హాజరైన ముఖ్య నేతలు:** ఈ అవగాహన సదస్సుకు టీడీపీ సీనియర్ నాయకులు, నందికొట్కూరు నియోజకవర్గ ఇన్‌చార్జి గౌరు వెంకట రెడ్డి, పాణ్యం నియోజకవర్గ యువ నాయకులు గౌరు జనార్దన్ రెడ్డి, ా×= పాణ్యం నియోజకవర్గ పరిశీలకులు లక్ష్మీ ప్రసాద్ ముఖ్య అతిథులుగా హాజరై దిశానిర్దేశం చేశారు. వీరితో పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్‌పర్సన్, నంద్యాల పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు కమ్మరి పార్వతమ్మ, నియోజకవర్గ పరిధిలోని ముఖ్య నాయకులు, పదాధికారులు మరియు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# జిల్లా ఆర్థికాభివృద్ధికి హార్టికల్చర్, పశుసంవర్ధక రంగాలే కీలకం.

వనరులను సమర్థవంతంగా వినియోగిస్తే నంద్యాలను రాష్ట్రంలోనే అగ్రగామి జిల్లాగా తీర్చిదిద్దవచ్చు.

- ప్రజలకు వేగవంతమైన సేవలందించడమే ప్రభుత్వ లక్ష్యం.
- జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.






పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నంద్యాల జిల్లాలో అపారమైన సహజ, మానవ వనరులు ఉన్నప్పటికీ వాటిని పూర్తిస్థాయిలో వినియోగించుకోలేకపోవడం వల్ల అభివృద్ధి అవకాశాలు పరిమితమవుతున్నాయని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా అభివృద్ధి, ప్రజల ఆదాయ వృద్ధి, ప్రభుత్వ సేవల మెరుగుదలపై గుర్తింపు పొందిన సేవాసంఘాల సభ్యులతో మండలి సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి మాట్లాడుతూ జిల్లా స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ)లో వ్యవసాయ మరియు అనుబంధ రంగాల వాటా 42 శాతం, సేవా రంగం వాటా 39 శాతం ఉండగా, పారిశ్రామిక రంగం వాటా కేవలం 19 శాతం మాత్రమే ఉందన్నారు. పరిశ్రమల ద్వారా వచ్చే ఆదాయం తక్కువగా ఉండటం వల్ల జిల్లా ఆర్థికాభివృద్ధి ఆశించిన స్థాయిలో జరగడం లేదని పేర్కొన్నారు. పారిశ్రామిక రంగాన్ని బలోపేతం చేయడంతో పాటు అధిక ఆదాయం అందించే రంగాలపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాలో ప్రస్తుతం కేవలం 37 వేల హెక్టార్లలో సాగవుతున్న హార్టికల్చర్ పంటల ద్వారా సుమారు రూ.7 వేల కోట్ల ఆదాయం లభిస్తుండగా, దాదాపు 2.5 లక్షల హెక్టార్లలో సాగవుతున్న వరి మరియు ఇతర సాంప్రదాయ పంటల ద్వారా కేవలం రూ.3 వేల కోట్ల ఆదాయం మాత్రమే వస్తోందని వివరించారు. ఈ గణాంకాలే తోటపంటల ఆర్థిక ప్రాధాన్యతను స్పష్టంగా తెలియజేస్తున్నాయని అన్నారు. రైతుల ఆదాయాలను పెంచాలంటే హార్టికల్చర్, పశు సంవర్ధక రంగాల విస్తరణకు అధికారులు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. నంద్యాల జిల్లాలో వనరులు సమృద్ధిగా ఉన్నప్పటికీ ప్రస్తుతం అందుబాటులో ఉన్న వనరులలో 20 శాతం కూడా పూర్తిస్థాయిలో వినియోగించుకోలేకపోతున్నామని కలెక్టర్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఉద్యోగులు కేవలం కార్యాలయాల్లో కూర్చుని ఫైళ్లు క్లియర్ చేయడం మాత్రమే కాకుండా, ప్రజల అవసరాలను అర్థం చేసుకుంటూ సానుభూతి, బాధ్యతతో పనిచేయాలని సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారం, జిల్లా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో అధికారులు చురుకైన పాత్ర పోషించాలని కోరారు. ఉద్యోగుల నుండి పనితీరు మెరుగుపరచడానికే తన సమయం ఎక్కువగా వెచ్చించాల్సి వస్తోందని, దీంతో కొత్త అభివృద్ధి కార్యక్రమాలపై మరింత దృష్టి సారించే అవకాశాలు తగ్గిపోతున్నాయని ఆమె పేర్కొన్నారు. ప్రతి శాఖ అధికారి బాధ్యతాయుతంగా పనిచేస్తే జిల్లా అభివృద్ధి వేగవంతం అవుతుందని చెప్పారు. గతంలో 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్'కు ప్రాధాన్యత ఉండేదని, ప్రస్తుతం ప్రభుత్వం 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ గవర్నెన్స్'కు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ప్రజలకు సేవలు ఎంత వేగంగా, సమర్థవంతంగా అందుతున్నాయన్నదే ప్రభుత్వ పనితీరుకు కొలమానంగా మారిందన్నారు.

ప్రతి ప్రభుత్వ ఉద్యోగి ప్రజలకు త్వరితగతిన సేవలు అందించేందుకు కట్టుబడి ఉండాలని సూచించారు. ఉద్యోగులు ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని పనిచేయాల్సిన సందర్భంలో కొన్నిసార్లు రాజకీయ ఒత్తిళ్లను ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. అలాంటి పరిస్థితుల్లో నిజాయితీగా, నిబంధనల ప్రకారం పనిచేసే ఉద్యోగులకు జిల్లా యంత్రాంగం పూర్తి స్థాయిలో అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ప్రతి ఉద్యోగి తటస్థ వైఖరితో వ్యవహరిస్తూ, సర్వీస్ మరియు క్లాసిఫికేషన్ నిబంధనలను పాటిస్తూ విధులు నిర్వర్తిస్తే చాలా సమస్యలు సులభంగా పరిష్కారమవుతాయని తెలిపారు. జిల్లా అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తే నంద్యాల జిల్లాను రాష్ట్రంలోనే టాప్-5 జిల్లాల్లో ఒకటిగా నిలబెట్టడం సాధ్యమవుతుందని కలెక్టర్ జి. రాజకుమారి పేర్కొన్నారు.

# నకిలీ పత్రాలు సృష్టించి భూమిని ఆక్రమించిన వ్యక్తి అరెస్ట్.

పల్లె వెలుగు నంద్యాల క్రైమ్. నంద్యాల ×× టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పద్మావతి నగర్, బి-9



హోటల్ సమీపంలో ఉన్న సర్వే నెం.739లోని ఎం సి.0.50 సెంట్ల స్థలానికి సంబంధించిన నకిలీ పత్రాల సృష్టి, భూమి ఆక్రమణ, మోసం మరియు కుట్ర వ్యవహారంపై నంద్యాల 2 పట్టన పియస్ లో నమోదు అయిన క్రైమ్ నెంబర్.24/2026, యు/ఎస్ 338,61(2),111,329(3),351(2) ఆర్/డబ్ల్యూ 3(5) బి.ఎన్.ఎస్ నమోదు అయిన కేసులో ముద్దాయి యొక్క అరెస్ట్ గురించి,

గాజుల ఖాసిం సాబ్, తండ్రి గాజుల అల్లి సాహెబ్, నంద్యాల పట్టణానికి చెందిన వ్యక్తి. ఆయనకు సంతానం లేకపోయినప్పటికీ, బనగానపల్లెకు చెందిన గాజుల అహమ్మద్ హుస్సేన్ తన పేరును "రహమత్ హుస్సేన్"గా మార్చుకుని, తాను గాజుల ఖాసిం సాబ్‌కు వారసుడినని తప్పుడు విధంగా చూపిస్తూ నకిలీ వారసత్వ పత్రాలు మరియు ఇతర డాక్యుమెంట్లు సృష్టించినట్లు విచారణలో వెల్లడైంది. ఈ నకిలీ పత్రాల ఆధారంగా 1990 సంవత్సరంలో సర్వే నెం.739లోని ఎం సి.0.50 సెంట్ల స్థలాన్ని టీకా సత్యనారాయణ భార్య లక్ష్మీదేవికి విక్రయించినట్లు, అనంతరం టీకా సత్యనారాయణ కుటుంబ సభ్యులు అయిన టీకా ఈశ్వర్, టీకా ప్రవీణ్ కుమార్, టీకా నీలిమలు, అహమ్మద్ హుస్సేన్ సహకారంతో 2006 సంవత్సరంలో అదే స్థలంలోని 45 సెంట్లను పెసల శ్రీకాంత్, పెసల శ్రీనాథ్‌లకు, మిగిలిన 3 సెంట్లను షేకున్ బీకి విక్రయించినట్లు గుర్తించబడింది. ఈ ప్రక్రియలో నకిలీ పత్రాల తయారీ, తప్పుడు సబ్-డివిజన్ నంబర్ "739/3" సృష్టి, ఆధార్ కార్డులు మరియు ఇతర రికార్డులలో జనన తేదీల మార్పులు జరిగినట్లు విచారణలో తేలింది. ఈ విషయమై గాజుల ఖాసిం సాబ్ వారసుల్లో ఒకరైన గాజుల మహబూబ్ బాష ఇచ్చిన ఫిర్యాదు మేరకు నంద్యాల ×× టౌన్ పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నెంబర్.24/2026, యు/ఎస్ 338, 61(2), 111, 329(3), 351(2) ఆర్/డబ్ల్యూ 3(5) బి ఎన్ ఎస్ కింద కేసు నమోదు చేయబడింది. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చేపట్టిన విచారణలో సాక్షులను విచారించడం, రిజిస్ట్రేషన్ పత్రాలు, రెవెన్యూ రికార్డులు, నంద్యాల ఆర్డిఓ కార్యాలయం నుండి పొందిన విచారణ నివేదికలు పరిశీలించడం ద్వారా, నిందితులు నకిలీ పత్రాల ఆధారంగా భూమి లావాదేవీలు నిర్వహించినట్లు నిర్ధారణ అయింది.

ఈ రోజు అనగా 10-06-2026 ఉదయం అందిన విశ్వసనీయ సమాచారం మేరకు కేసులోని ప్రధాన నిందితుడు గాజుల అహమ్మద్ హుస్సేన్ ఏ రహమత్ హుస్సేన్ (ఎ-1), వయస్సు 70 సంవత్సరాలు, ఖాజీవాడ, బనగానపల్లె ను నంద్యాల ఆర్ టి సి బస్టాండ్ అవుట్ గేట్ సమీపంలో అదుపులోకి తీసుకుని విచారించగా, తాను తప్పుడు వారసత్వ పత్రాలు, నకిలీ డాక్యుమెంట్లు, తప్పుడు సబ్-డివిజన్ "739/3" సృష్టి, ఆధార్ మరియు ఇతర రికార్డులలో మార్పులు చేసి భూమి విక్రయాలకు పాల్పడినట్లు వెల్లడించాడు.

అతని వద్ద నుండి క్రింది సంబంధిత పత్రాల జిరాక్స్ కాపీలు స్వాధీనం చేసుకోవడం జరిగింది:
1934, 1951 సంవత్సరాలకు సంబంధించిన వారసత్వ/దస్తావేజు పత్రాలు
1967, 1976 సంవత్సరాల రిజిస్ట్రేషన్ పత్రాలు
1982, 1990 సంవత్సరాల భూమి విక్రయ రిజిస్ట్రేషన్ పత్రాలు సర్వే నెం.739కు సంబంధించిన తప్పుడు సబ్-డివిజన్ "739/3" పత్రాలు వేర్వేరు జనన తేదీలతో ఉన్న ఆధార్ కార్డు కాపీలు ట్రాన్స్‌ఫర్ సర్టిఫికేట్ (టి సి) మరియు ఇతర సంబంధిత పత్రాలు విచారణలో షరీఫ్ (ఎ-2), టీకా ఈశ్వర్ (ఎ-3), టీకా ప్రవీణ్ కుమార్ (ఎ-4), టీకా నీలిమ (ఎ-5), పెసల శ్రీకాంత్ (ఎ-6), షేకున్ బీ (ఎ-7) తదితరులు పరస్పరం కుట్రపూర్వకంగా నకిలీ పత్రాల సృష్టి, భూముల అక్రమ విక్రయాలు, మోసం మరియు బెదిరింపులకు పాల్పడినట్లు వెల్లడైంది.

అరెస్ట్ చేసిన ప్రధాన నిందితుడు గాజుల అహమ్మద్ హుస్సేన్ ఏ రహమత్ హుస్సేన్‌ను గౌరవ న్యాయస్థానంలో హాజరుపరచి రిమాండ్‌కు పంపించడమైనది. కేసులో మిగిలిన నిందితుల కోసం గాలింపు చర్యలు కొనసాగిస్తున్నాయి.

## గత ప్రభుత్వంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి దొంగఓట్లు నమోదు చేయించి స్థానిక సంస్థలలో గెలుపొందారు

- ఏపీ కో-ఆపరేటివ్ చైర్మన్ దేవల్ల మురళి
- స్థానిక సంస్థల ఎన్నికలకు అందరూ కలిసికట్టుగా పని చేయాలి:
- టిడిపి తాలూకా పరిశీలకులు-
- ఏపీ కోపరేటివ్ చైర్మన్ దేవల్ల మురళి




ఆళ్లగడ్డ, ప్రతినిధి జూన్ 10 పల్లె వెలుగు రాష్ట్ర టిడిపి పార్టీఅధిస్థానం ఆదేశించిన పనులలో క్షేత్ర స్థాయిలో అందరూ కలిసి కట్టుగా పని చెయ్యాలని ఇందులో రాజీ పడేది లేదని టిడిపి తాలుకా పరిశీలకులు, ఏపి కోఆపరేటివ్ చైర్మెన్ దేవల్ల మురళి అన్నారు. బుధవారం పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలోని కార్యాలయంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఆధ్వర్యంలో నియోజకవర్గం లో వార్డు మ్యాపింగ్ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు. ఓటర్ మ్యాపింగ్ కోసం 14 వ తేది వరకు సమయం ఉంది తాలుకాలోని ఆరు మండలాల కన్వీనర్లు, క్లస్టర్ ఇన్చార్జులు , బూత్ కన్వీనర్లు , సీనియర్ నాయకులు అందరూ కలిసి ఓటర్ మ్యాపింగ్ కోసం పని చేయ్యాలన్నారు. ఇది పార్టీకి ఎంతో కీలకం కాబట్టి అధిస్థానం ఇందుకోసం శిక్షణ తరగతులు నిర్వహించి జాగ్రత్తపరచాలన్నారు . ముఖ్యంగా మన ఓటు ఉందా లేదా సరిచూసుకోవాలని లేకుంటే సంబంధిత అధికారుల వద్ద నమొదు చేయించు కోవాలన్నారు. గత ప్రభుత్వ హయంలో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దొంగ ఓట్లు నమొదు చేయించి స్థానిక సంస్థలలో గెలుపోందారన్నారు. అలాంటి పరిస్థితి రాకుండా ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఓటరు నమొదు చేయించాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో సర్పంచ్లు, జెడ్పిటీసీలు, మున్సిపాలటీలు అన్ని టిడిపి కైవసం చేసుకునేలా, ఓటర్ల నమోదు దొంగ ఓట్ల తొలగింపు కార్యక్రమం చేంయించాలని ఆయన సూచించారు. రాష్ట్ర పార్టీ ఆదేశాల ప్రకారం ప్రతి ఒక్కరు కష్ట పడి బిఎల్ఎల సమన్వయంతో పని చేయ్యాలని కోరారు. అలాగే ఈ రెండు సంవత్సరాలలో తెలుగు దేశం పార్టీ కూటమి ప్రభుత్వం ప్రజలకు చేసిన మేలును కూడా ఈనెల 14 తరువాత గ్రామ గ్రామన ప్రజలకు తెలియజేయ్యాలన్నారు. ఇందు కోసం ఇంటిటి కి వెళ్లి ప్రజలకు సూపర్ సి క్స్ పథకాల గురించి వివరించి వారికి జరిగిన మేలు గురించి చెప్పాలని తెలిపారు. ఈ సమావేశంలో కౌన్సిలర్ హుస్సేన్ భాష టిడిపి యునిట్ ఇన్చార్జీ సుబ్రమణ్యం, సంజీవ, సలాం తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం: ఎంపీడీవో



మహానంది, పల్లె వెలుగు పరిసరాల పరిశుభ్రతతోనే ప్రతిఒక్కరూ ఆరోగ్యంగా ఉంటారని ఎంపీడీవో మహబూబ్ దౌలా పేర్కొన్నారు. బుధవారం మహానందిలోని తహసిల్దార్ కార్యాలయం వద్ద స్వచ్ఛత కార్యక్రమం నిర్వహించారు. పరిసరాల్లో పిచ్చి మొక్కలు,చెత్తాచెదారాన్ని తొలగించి డ్రైనేజీ కాలువలను శుభ్రపరిచారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ..ప్రతిఒక్కరూ పరిసరాల పరిశుభ్రతను పాటించి ఆరోగ్యంగా జీవించాలన్నారు. వర్షాలు కురుస్తున్నాయని ప్రతి ఇంటి పరిసరాల్లో నీరు నిల్వలేకుండా జాగ్రత్తలు వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో సంజీవ కుమార్, పంచాయతీ కార్యదర్శి భాస్కర్ పాల్గొన్నారు.

## గాజులపల్లెలో బాలకృష్ణ జన్మదిన వేడుకలు



మహానంది, పల్లె వెలుగు మహానంది మండలం గాజులపల్లె గ్రామంలో గోపవరం సొసైటీ చైర్మన్ గంగవరపు ఉమామహేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో హిందూపురం ఎమ్మెల్యే సినీ నటుడు నందమూరి బాలకృష్ణ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. బుధవారం రాత్రి స్థానిక టిడిపి కార్యాలయంలో బాలకృష్ణ పుట్టినరోజు వేడుకల కేకును కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ మాట్లాడుతూ.. సినీ, రాజకీయ, సేవా రంగంలో లెజెండ్ బాలకృష్ణ అని అన్నారు. ఆయన ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో ప్రజలకు మరిన్ని సేవలు చేయాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎస్, ఐఆర్ వర్క్‌షాప్ సమావేశం

మండల టిడిపి నాయకులు








నందవరం పల్లె వెలుగు జూన్ 19 నందవరం మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల టిడిపి అధ్యక్షుడు కాసీంవలి, మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్ పర్సన్ పుష్పావతి గార్ల ఆధ్వర్యంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ వర్క్‌షాప్ మరియు కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఓటరు జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బీఎల్ఏల బాధ్యతలు, ఓటర్ల ధృవీకరణ విధానం, మైటీడీపీ (వీఋణూ) యాప్‌లో వివరాల నమోదు మరియు నవీకరణ అంశాలను వివరించారు. దీని ద్వారా ఓటరు జాబితాల్లో మరింత పారదర్శకత మరియు ఖచ్చితత్వం తీసుకురావచ్చని పేర్కొన్నారు. జూన్ 14వ తేదీ నుండి ఓటరు ధృవీకరణ కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో ప్రారంభించాలని బీఎల్ఏలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ఇ నాయకులు క్లస్టర్, యూనిట్ ఇన్ ఛార్జ్ లు, బూత్ లెవల్ ఏజెంట్లు (దీూాం), వార్డు/గ్రామ నాయకులు మరియు కుటుంబ సాధికార సారథులు పాల్గొన్నారు.

# నందమూరి బాలకృష్ణకి శుభాకాంక్షలు




నందవరం పల్లె వెలుగు జూన్ 10 నందవరం మండలంలో నందవరం గ్రామంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు కాసీం వలి, మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్ పర్సన్ పుష్పావతి గార్ల ఆధ్వర్యంలో బుధవారం నందమూరి బాలకృష్ణ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు తినిపించుకుంటూ ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సినిమా రంగంలోనైనా, రాజకీయాల్లోనైనా, సేవా కార్యక్రమాల్లోనైనా బాలయ్యకు తిరుగులేదని, ప్రజా సేవ చేస్తూ నటుడిగా తనదైన మంచి మనసున్న నందమూరి బాలయ్యకు నందవరం మండల టిడిపి శ్రేణులు, నందమూరి అభిమానులు, ప్రజల తరపున ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.

# అర్హులందరికీ ఓటు హక్కు కల్పించాలి.. అనర్హుల పేర్లకు తావివ్వొద్దు.

## ప్రత్యేక ఓటరు జాబితా సవరణను పారదర్శకంగా నిర్వహించాలి: బీఎల్ఓలకు కలెక్టర్ దిశానిర్దేశం.



- జూలై 21న డ్రాఫ్ట్ ఓటరు జాబితా.. సెప్టెంబర్ 22న తుది జాబితా విడుదల.
- జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.




పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు చేపట్టనున్న ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ ( స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్-2026) కార్యక్రమాన్ని నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి బూత్ స్థాయి అధికారులకు (బీఎల్ఓలు) సూచించారు. బుధవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాలులో బనగానపల్లె, డోన్ నియోజకవర్గాలకు చెందిన బీఎల్ఓలు, సూపర్వైజర్లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్, జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ లు స్వయంగా పాల్గొని మార్గదర్శకాలు అందించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేలా చర్యలు తీసుకోవాలని, అదే సమయంలో అనర్హుల పేర్లు ఓటరు జాబితాలో చేరకుండా అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా క్షేత్రస్థాయిలో ప్రతి వివరాన్ని క్షుణ్ణంగా పరిశీలించి, ఖచ్చితమైన సమాచారంతో ఓటరు జాబితాను రూపొందించాలని ఆదేశించారు. ప్రజా ప్రాతినిధ్య చట్టం-1950 ప్రకారం ఓటరు జాబితాల రూపకల్పన, ప్రజా ప్రాతినిధ్య చట్టం-1951 ప్రకారం ఎన్నికల నిర్వహణ జరుగుతుందని వివరించారు.

*తప్పుడు వివరాలతో డిక్లరేషన్ సమర్పించే ఓటర్లపై ప్రజా ప్రాతినిధ్య చట్టంలోని సెక్షన్-31 ప్రకారం చర్యలు తీసుకునే అవకాశం ఉందని హెచ్చరించారు. అలాగే ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యం లేదా నిబంధనల ఉల్లంఘనకు పాల్పడిన అధికారులపై సెక్షన్-32 కింద కఠిన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. జూన్ 15 నుంచి ఇంటింటి సర్వే ప్రారంభం కానున్నప్పటికీ, అప్పటి వరకు వేచి ఉండకుండా ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీని వెంటనే ప్రారంభించాలని బీఎల్ఓలకు ఆదేశించారు. ప్రతి అర్హ ఓటరుకు ఫారం అందేలా చర్యలు తీసుకోవడంతో పాటు, ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియను కూడా సమాంతరంగా పూర్తి చేయాలని సూచించారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులు రాజకీయ పక్షపాతం లేకుండా పూర్తిగా తటస్థంగా వ్యవహరించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఏ రాజకీయ పార్టీకి అనుకూలంగా లేదా వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారనే భావన కలగకుండా ప్రశాంతంగా, బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని సూచించారు.*

ఓటరుగా నమోదు కావడానికి భారతీయ పౌరసత్వం కలిగి ఉండటం, 2026 జూలై 1 నాటికి 18 సంవత్సరాల వయస్సు పూర్తి కావడం, సంబంధిత ప్రాంతంలో సాధారణ నివాసిగా ఉండటం వంటి అర్హతలు అవసరమని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరిని ఓటరు జాబితాలో చేర్చేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జూన్ 15 నుంచి జూలై 14 వరకు ఇంటింటి సర్వే నిర్వహించి ఓటర్ల వివరాలను సేకరించి డిజిటలైజ్ చేయాలని ఆదేశించారు. ఒకే ఫారాన్ని పునరావృతంగా డిజిటలైజ్ చేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, డిజిటలైజ్ చేసిన ఫారాలపై స్పష్టమైన గుర్తింపు ఉండాలని పేర్కొన్నారు. ఎన్యూమరేషన్ ఫారాలు తిరిగి రాని సందర్భాల్లో కేవలం 'ఆబ్సెంట్', 'షిఫ్టెడ్', 'డెత్', 'డూప్లికేట్' అనే నాలుగు కారణాలను మాత్రమే నమోదు చేయాలని సూచించారు. ఈ వివరాల ఆధారంగా బూత్ వారీగా ప్రత్యేక జాబితాలు తయారు చేసి ప్రజల అభ్యంతరాల కోసం అందుబాటులో ఉంచాలని తెలిపారు.



*డ్రాఫ్ట్ ఓటరు జాబితాను జూలై 21న ప్రచురించనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. అనంతరం క్లెయిమ్స్, అభ్యంతరాల స్వీకరణ కొనసాగుతుందని, ఫారం--6 ద్వారా కొత్త ఓటరు నమోదు, ఫారం--7 ద్వారా పేర్ల తొలగింపు, ఫారం--8 ద్వారా వివరాల సవరణ లేదా నియోజకవర్గ మార్పులు చేపట్టవచ్చని వివరించారు. అన్ని అభ్యంతరాలు, క్లెయిమ్స్ పరిష్కరించిన అనంతరం సెప్టెంబర్ 22న తుది ఓటరు జాబితాను ప్రచురిస్తామని తెలిపారు. ఎన్యూమరేషన్ ఫారాలతో పాటు ఆధార్, రేషన్ కార్డు, పాత ఎపిక్ కార్డు వంటి పత్రాల జిరాక్స్ కాపీలు సేకరించవద్దని సూచించారు. అవసరమైన సందర్భాల్లో మాత్రమే ఎన్నికల సంఘం సూచించిన గుర్తింపు లేదా నివాస ధ్రువీకరణ పత్రాల్లో ఏదో ఒకటి స్వీకరించాలని చెప్పారు.*

పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణపై ప్రత్యేక దృష్టి సారించాలని తహసీల్దార్లను ఆదేశించారు. జూలై 14లోపు పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ ప్రతిపాదనలను ఎన్నికల సంఘానికి పంపాల్సి ఉందని, ప్రతి పోలింగ్ కేంద్రంలో గరిష్ఠంగా 1,200 మంది ఓటర్లు మాత్రమే ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అవసరమైతే పోలింగ్ కేంద్రాల విభజన చేపట్టాలని, అయితే ఒకే కుటుంబ సభ్యులు వేర్వేరు కేంద్రాలకు వెళ్లాల్సిన పరిస్థితి రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఏఈఆర్ఓలను ఆదేశించారు. అలాగే ప్రతి ఏఈఆర్ఓ కార్యాలయంలో హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాటు చేసి, హెల్ప్‌లైన్ నంబర్ 1950ను ప్రజలకు అందుబాటులో ఉంచాలని సూచించారు. సిస్టమ్ గుర్తించిన లోపాలు, వ్యత్యాసాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి సరిచేయాలని ఆదేశించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో డీఆర్ఓ రాము నాయక్, డోన్, బనగానపల్లె ఆర్డీఓలు, సంబంధిత నియోజకవర్గ మండలాల బీఎల్ఓలు, సూపర్వైజర్లు, ఏఈఆర్ఓలు తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ స్టీల్ ప్లాంట్ ఘటన 9 మంది మృతి బాధాకరం.

- మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపిన రాష్ట్ర కురుబ కురుమ కార్పొరేషన్ చైర్మన్ మాన్వి దేవేంద్రప్ప.
- రాజకీయ దుష్ప్రచారం వద్దు బాధితుల కుటుంబాలకు అండగా నిలుద్దాం.

ఆదోని (పల్లె వెలుగు): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విశాఖ స్టీల్ ప్లాంట్ వర్కర్స్ ఈరోజు కొంత అప్రమతంగా ఉండడంతో తొమ్మిది మంది మృతి చెందారు, ఇది ఎంతో బాధాకరం అని దిగ్భ్రాంతికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కురుబ కురుమ కార్పొరేషన్ చైర్మన్ మాన్వి దేవేంద్రప్ప బాధపడ్డారు దీన్ని రాజకీయ దుష్ప్రచారం చేయకుండా బాధిత కుటుంబాలకు అండగా నిలిచి తగిన పరిహారం అందించడంలో ముందడుగు వేయాలని చైర్మన్ సూచించారు ఈ ఘటన జరగడానికి కారణం తెలుసుకొని తగిన చర్యలను ప్రభుత్వం తీసుకుంటుంది కానీ కొన్ని రాజకీయ పార్టీలు దీన్ని రాజకీయ దుష్ప్రచారానికి పాల్పడుతున్నాయి ఇది ఎవరు నమ్మదండి కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఏ ఒక్క ప్రజకు అన్యాయం జరగకుండా చూసుకునే బాధ్యత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తీసుకున్నారు అదే బాటలో తనయుడు యువనేత నారా లోకేష్ ప్రజలతో ఎల్లప్పుడూ అండగా ఉంటూ ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ ప్రజలతోనే సమయం గడుపుతూ ఉంటారు ఈ ఘటన జరిగిన కొన్ని గంటలకే నారా లోకేష్ అక్కడికి చేరుకుని ఆ ఘటనకు సంబంధించిన సమాచారాన్ని తెలుసుకొని మృతి చెందిన బాధిత కుటుంబాలకు భరోసా కల్పించడానికి ముందడుగు వేశారు ఆ కుటుంబ సభ్యులతో నేరుగా మాట్లాడడం జరిగింది. ఆ కుటుంబాలను ఈ ప్రభుత్వం ఆదుకుంటుందని భరోసా కల్పించారు కానీ కొన్ని పనికిమాలిన రాజకీయ పార్టీలు దీన్ని అడ్డుపెట్టుకొని దుష్ప్రచారానికి పాల్పడుతున్నాయి అది ఎవరు నమ్మదండి లోకేష్ బాబు ఉన్నంతవరకు ఆంధ్ర రాష్ట్రంలో ఏ కుటుంబానికి కూడా అన్యాయం జరగకుండా చూసుకునే బాధ్యత లోకేష్ తీసుకుంటారు ఎవరు అధైర్య పడకుండా ఉండాలని చైర్మన్ సూచించారు




# ఓటర్ల జాబితా సమగ్ర సవరణపై టిడిపి కార్యకర్తలకు శిక్షణ



హోళగుంద పల్లె వెలుగు జూన్ 10 హెుళగుంద గెస్ట్ హౌస్‌లో ఆలూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జ్ వైకుంఠం జ్యోతి ఆదేశాల మేరకు మండల స్థాయి శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల ప్రధాన కార్యదర్శి ఈబీజీ గోవింద్ గౌడ్‌తో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. శిక్షణా కార్యక్రమంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ, కొత్త ఓటర్ల నమోదు, వివరాల మార్పులు, పేర్ల తొలగింపు వంటి అంశాలపై కార్యకర్తలకు అవగాహన కల్పించారు. ఎన్నికల ప్రక్రియలో ఓటర్ల జాబితా ప్రాధాన్యతను వివరించి, ప్రతి అర్హుడైన ఓటరు జాబితాలో ఉండేలా కృషి చేయాలని సూచించారు.అలాగే పార్టీ సంస్థాగత బలోపేతం, ప్రజా సమస్యలను గుర్తించి పరిష్కారానికి కృషి చేయడం, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో కార్యకర్తల పాత్రపై నాయకులు మార్గనిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు, మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. శిక్షణా తరగతులు విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులను పాల్గొన్న వారు అభినందించారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్ధులకు ఘన సన్మానం

- మోడల్ స్కూల్‌లో సీట్లు సాధించిన చంద్రపల్లి విద్యార్థులు
- ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు: కే.బీ. దామోదర్ నాయుడు



పల్లె వెలుగు -ప్యాపలి మండలంలోని చంద్రపల్లి గ్రామంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటారు. గత విద్యాసంవత్సరం ఏప్రిల్ నెలలో నిర్వహించిన మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్షల్లో చంద్రపల్లి ప్రభుత్వ పాఠశాలలో 5వ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు లక్ష్మీనరసింహ, ధనవిక ఉత్తీర్ణత సాధించి, డోన్ మోడల్ స్కూల్‌లో సీట్లు కైవసం చేసుకున్నారు. రెండు రోజుల క్రితమే ఈ విద్యార్థులు డోన్ మోడల్ స్కూల్‌లో చేరారు.

?ఈ విద్యావిజయాన్ని పురస్కరించుకుని బుధవారం సాయంత్రం చంద్రపల్లి గ్రామంలోని రచ్చకట్ట వద్ద గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రుల సమక్షంలో పాఠశాల తరపున విద్యార్థులకు ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఎ ా ం ౕ శ ా ల ప్రధానోపాధ్యాయులు అబ్దుల్ లతీఫ్, ఉపాధ్యాయులు శివకేశవులు విద్యార్థులను శాలువాలతో ఘనంగా సన్మానించారు.

?ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు అబ్దుల్ లతీఫ్ మాట్లాడుతూ.. "గత సంవత్సరం జూన్ 9వ తేదీన నేను ఇక్కడ విధుల్లో చేరిన రోజే విద్యార్థులను ఉత్తమంగా తీర్చిదిద్దుతానని గ్రామానికి మాట ఇచ్చాను. ఈ రోజు మా పాఠశాల విద్యార్థులు మోడల్ స్కూల్ సీట్లు సాధించి నా మాటను నిలబెట్టడం ఎంతో ఆనందంగా ఉంది" అని హర్షం వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు ప్రైవేటు పాఠశాలలకు వెళ్లి వేలకు వేలు ఫీజులు కట్టి ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా, అన్ని వసతులూ ఉచితంగా అందిస్తున్న ప్రభుత్వ పాఠశాలల్లోనే తమ పిల్లలను చేర్పించాలని ఆయన కోరారు.

బిజెపి మండల అధ్యక్షులు, గ్రామ నాయకులు కే.బీ. దామోదర్ నాయుడు మాట్లాడుతూ.. ప్రధానోపాధ్యాయులు అబ్దుల్ లతీఫ్ పాఠశాల బాధ్యతలు స్వీకరించిన తర్వాత చంద్రపల్లి పాఠశాల పరిస్థితులు పూర్తిగా మారిపోయాయని ప్రశంసించారు. ఆయన ఇచ్చిన మాట ప్రకారం విద్యార్థులను మోడల్ స్కూల్ సీట్లకు అర్హులుగా తీర్చిదిద్దడం అభినందనీయమన్నారు. తల్లిదండ్రులంతా ప్రభుత్వ పాఠశాలలనే ప్రాధాన్యత ఇవ్వాలని పిలుపునిచ్చారు.

?పాఠశాల విద్యార్థులు సాధించిన ప్రగతిని చంద్రపల్లి తెలుగుదేశం పార్టీ నాయకులు లక్ష్మీనారాయణకు వివరించగా, ఆయన సానుకూలంగా స్పందించారు. తన తండ్రి జ్ఞాపకార్థం పాఠశాల విద్యార్థులందరికీ ఉచితంగా నోట్ పుస్తకాలను పంపిణీ చేస్తానని లక్ష్మీనారాయణ ఈ సందర్భంగా మాట ఇచ్చారు. లక్ష్మీనారాయణ ఉదారతకు గ్రామస్తులు, ఉపాధ్యాయ బృందం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, విద్యార్థుల తల్లిదండ్రులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అందరూ చట్టాల గురించి తెలుసుకోవాలి.



ఆళ్లగడ్డ, ప్రతినిధి జూన్ 10 పల్లె వెలుగు ప్రతి ఒక్కరు చట్టాల గురించి తెలుసుకో వాలని ఐసిడిఎస్ సూపర్ వైజర్ పార్వతి తెలిపారు. బుధవారం మండలం లోని చింతకొమ్మదిన్నే గ్రావ సంలో ఉపాది హామి లో పని చేస్తున్న కూలీలకు బేటి బచావో బేటి పడావో కార్యక్రమంలో భాంగంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ పార్వతి మాట్లాడుతూ ముఖ్యంగా మహిళలు ఫోక్సో, యాక్టివ్ మహిళల పై లైంగిక వేధింపులు మూఢ నమ్మకాల పై ఉపాధి కూలీలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు శ్రీదేవి, ఫిల్డ్ ఆఫీసర్ జాఫర్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం స్థానిక అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేశారు. కేంద్రం లోని వివిధ రికార్డులను పరిశీలించి పిల్లలకు పౌష్టికాహారం పంపిణీ పై ఆరా తీశారు.

Printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No :-9849499960,9059696959 Email id: Pallevelugunews9@gmail.com